

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి "కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు–2026" ఆహ్వానం అందజేసిన మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఈవో సుధాకర్ రెడ్డి

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 11-02-2026 పేజీలు : 16

## జిల్లాలో పి4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**అన్ని ప్రమాణికాల్లో జిల్లా 100% పురోగతిని సాధించాలి**

కడప, ఫిబ్రవరి 9 : (విజన్ ఆంధ్ర) దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న పీ4 కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయడంతో పాటు అన్ని శాఖలు అన్ని పేరామీటర్లలో.. వందశాతం పురోగతిని సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.



8 పేజీలో...

## రెండు గంటల్లో చేదించిన దొంగతనం కేసు, నిందితుడి అరెస్ట్

**దొంగతనం చేయబడిన మూడున్నర తులాల బంగారం, 50 తులాల వెండి, 8 తులాల రాగి తిరిగి రికవరీ.**

**100% రికవరీ**

**కేసు చేదించిన జైనథ్ పోలీసులు**

**సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**

**అదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

9 పేజీలో



## మున్సిపాలిటీ ఎన్నికకు పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

**1000 సిబ్బందితో పోలీసు బందోబస్తు ప్రక్రియ**

**పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు**

**35 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్టాటిక్ ఫోర్స్, స్పెషల్ పార్టీ బలగాలు**

**ఇప్పటివరకు పట్టణం లో 200 వ్యక్తులు బైండోవర్**

**80 మద్యం కేసులు నమోదు**

**దాదాపు 30 లక్షల నగదు స్వాధీనం**

**బందోబస్తులో పాల్గొననున్న ఫారెస్ట్, టిజిఎస్పి, ఏసీబీ, జైళ్ల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఎలక్ట్రిసిటీ, ఆర్టిసి, సిబ్బంది**

10 పేజీలో...



**పోలింగ్ స్టేషన్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ లతో బందోబస్తు ఏర్పాటు.**

**మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులకు ఎన్నికలు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

## ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని రాయలసీమ ఎకానమీ పవర్ హబ్ అభివృద్ధి చేస్తాం



**ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జేసీ నిధి మీనాజ్ ఏఎస్పీ విభూకృష్ణ హాజరు**

**ప్రొద్దుటూరు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం**

11 పేజీలో...

## జహీరాబాద్, కోహిర్ మున్సిపల్ ఎన్నికలకు భారీ భద్రత

**-- డీఎస్పీ సైదా నాయక్**



జహీరాబాద్ ఫిబ్రవరి 10 (విజన్ఆంధ్ర): జహీరాబాద్, కోహిర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి పోలీస్ భద్రత ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ సైదా నాయక్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల నిర్వహణ కోసం పోలీస్ శాఖ తరఫున 1 అడిషనల్ ఎస్పీ, 1 డీఎస్పీ, 6 సీఐలు, 20 ఎస్ఐలు, 150 మంది పోలీస్ కానిస్టేబుళ్లను విధుల్లో నియమించినట్లు ఆయన వెల్లడించారు. పోలింగ్ రోజున సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని డీఎస్పీ కోరారు.

# ముత్యంపేట గ్రామంలో కోతుల బెడద

మల్యాల. ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది ప్రజలు ఇంటి నుండి బయటకి రావడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇంటి లోపల డోర్స్ పెట్టుకుని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయి వ్యవసాయదారులకు ఇబ్బందు ఎదుర్కొంటుంన్రు . గవర్నమెంట్ స్కూలు ఆవరణలో కోతులు తీవ్రంగా ఉండడం వలన విద్యార్థులు స్కూలు పోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కోతుల బెడద నుండి విముక్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎన్నిసార్లు అధికారులకు గ్రామ అధికారులకు విన్నవించిన పట్టించుకున్న వారు లేరని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు

# ఏఎన్ఎం స్క్రీనింగ్ త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ అలీ



గద్వాల ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో గట్టు నందు పీహెచ్సీ సిబ్బందికి ఆస్పిరేషనల్ బ్లాక్ ఎన్సీడి స్క్రీనింగ్ పై రివ్యూ తీసుకోవడం జరిగింది. ఏఎన్ఎం స్క్రీనింగ్ 50 రోజులలో ముగుస్తున్న సందర్భంగా సబ్ సెంటర్లలో అన్నియు గ్రామాలలో ఉన్న 30 సంవత్సరంలపై పడినవారికి ఆధార్ కార్డుతో ఎన్సీడీ పోర్టల్ నందు లింక్ చేయాలని, అదేవిధంగా బీపీ షుగర్ క్యాన్సర్ కేసులను ఎంట లాగిన్ లో ఎంటర్ చేయాలని, సబ్ సెంటర్ ఏ ఎన్ ఏ.యం లకు, ఆశా కార్యకర్తలకు ఇన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ అడిగి తెలుసుకున్నారు. మిగిలిన స్క్రీనింగ్ ను త్వరగా పూర్తి చేయాలని మరోసారి గ్రామాల యందు తిరిగి ప్రైవేట్, గవర్నమెంట్ లో వాడే బివి షుగర్ కేసులను టార్గెట్ ప్రకారంగా చూసుకొని స్క్రీనింగ్ నిర్వహించాలని, ఆశా రికార్డులను ఏఎన్ఎంలు తనిఖీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్,గట్టు హెల్త్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

మేడిపల్లి,ఫిబ్రవరి10( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నేడు చిలుకానగర్ విద్యుత్ డివిజన్ పరిధిలో బాలాజీహిల్స్,సూర్యహిల్స్ ఫీడర్ల నిర్వహణా పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చిలుకానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, ఈస్ట్ బాలాజీ హిల్స్, మెకెడచిటల్ కాలనీ, న్యూ రామ్ నగర్, న్యూ హేమా నగర్, ఆదర్శ్ నగర్ లలో విద్యుత్ అంతరాయం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సూర్య హిల్స్, బాలాజీ హిల్స్, ఈదయ్య నగర్, న్యూ హేమా నగర్ కాలనీలలో సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.వినియోగదారులు అందరూ కూడా సహకరించాలని కోరారు.

# ప్రహరి గోడ లేక పార్కింగ్ అడ్డాగా మారిన బాపూజీ గ్రంథాలయం....

చిలుకూరు ఫిబ్రవరి 10:( విజన్ ఆంధ్ర) : చిలుకూరు బాపూజీ గ్రంథాలయం అంటే ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే చాలా గొప్ప పేరు ప్రఖ్యాతులు కలిగినటువంటి గ్రంథాలయం నేడు వాహనాలు పార్కింగ్ కు అడ్డాగా మారిందని గ్రామస్తులు చెవులు కోరుకుంటున్నారు, పాత భవనం ఉన్నప్పుడు గ్రంథాలయంలో లోపలికి పాఠకులు మాత్రమే వచ్చేవారని కొందరు మాట్లాడుకుంటున్నారు, ఇటీవల కాలంలో పాత భవనం కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవనం నిర్మించారు, కానీ చుట్టు ప్రహరీ గోడలు నిర్మించకుండా వదిలేశారు, గతంలో ఉన్నటువంటి ప్రహరీ గోడ రోడ్డు విస్తరణలో పోయింది,దాని వలన గ్రంథాలయం చుట్టూ ఎటువంటి రక్షణ లేకపోవడం వలన ఎవరు పడితే వాళ్ళు వాహనాలు నిలపడం జరుగుతుంది, ఈ వాహనాల వలన ఎలాంటి సమస్య వస్తుందోనని చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు ఆందోళన చెందుతున్నారు, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

# ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఎక్స్ లెన్స్ అవార్డు

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన యువ ఫోటోగ్రాఫర్ మాచర్ల మధుకు ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ఎక్సలెన్స్ అవార్డు లభించింది.

సోమవారం హైదరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ప్రొఫెషనల్ ఇండియన్ వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్స్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఫోటో పరివార్ మరియు ఫోటో ఫినా -- ఎడిట్ పాయింట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ కమల్ రాయ్, పంజాబ్‌కు చెందిన ప్రముఖ సినీ దర్శకుడు అరుణ్ కుమార్ చేతుల మీదుగా మాచర్ల మధు అవార్డును స్వీకరించారు. ఈ అవార్డు ఎంపికలో బాపు అకాడమీ భూపాల్ కుమార్, అభిమన్యు, ఎడిట్ పాయింట్ రమేష్, ఓం ప్రకాశ్, తెలంగాణ రాష్ట్ర ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, సచిన్ బోర్, గోల్డీ చావుల, గణేష్ (నాగపూర్) తో పాటు మహారాష్ట్ర, గుజరాత్,



పంజాబ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు మాచర్ల మధును అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు ఈ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల పోతుగల్ గ్రామస్తులు, ముస్తాబాద్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బిఆర్ఎస్ అధ్వర్యంలో అయిజ మున్సిపాలిటీలో భారీ ర్యాలీ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అలంపూర్ ఫిబ్రవరి 09(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టి మున్సిపల్ చైర్మేన్ అభ్యర్థి సిఎం.సురేష్ అద్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా పట్టణంలో 20 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా పలు వార్డులలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, అయిజ పట్టణంలో నీతివంతమైన పాలన కెసిఆర్ ప్రభుత్వం హయాంలో అందించామని రోడ్ల విస్తరణ,అంతర్గత రోడ్లు,డ్రైనేజీలు,,24గంటల మంచి నీటి సదుపాయం కల్పించామని మరోసారి సుపరిపాలన కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రోళ్ల వెకిలి చేష్టలు,అవమానాలు ఎదుర్కొని కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని కొనియాడారు. సంక్షేమ పథకాలు అమలులో కెసిఆర్ దేశంలోనే చరిత్ర సృష్టించారని రైతు బంధు,రైతు బీమా,కళ్యాణ లక్ష్మీ కెసిఆర్ కిట్టు,కంటివెలుగు,బతుకమ్మ చీరలు,ఆసరా పింఛన్లు విద్యార్థులకు విద్యా బరోసా అందించి సంక్షేమంలో, అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపారని అందుకే కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికలలో విజయం నాంది కావాలని పిలుపునిచ్చారు. అయిజ అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కాలనీల ప్రజలు, 20వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను నలిపేస్తున్న నల్లి

## -పెట్టుబడి దోసెడు..దిగుబడి చారెడు

## -ధర ఉన్నా...రైతుకు తప్పని తిప్పలు

వాజేడు,ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర): అన్న దాతలు ఎండనకా, వాననకా,పగలనకా,రాత్రనకా, పురుగనకా,పుట్టనకా ఆరు కాలం కష్టపడి పండించిన పంట ఏదో ఒక రూపంలో నష్టపోతున్నారు. అందులో మిర్చి రైతుల పరిస్థితి మరీ దారుణం..ఎంత శ్రమించినా ఫలితం శూన్యం.. గత మూడు సంవత్సరాల నుండి గిట్టుబాటు ధర లేక మిరప రైతు కన్నీరు పెట్టిన పరిస్థితి. ఈ సంవత్సరం కూడా సాగు మీద మమకారంతో రైతులు మిరప పంట మళ్లీ వేసిన ఇప్పుడు ధరలకు కొంతమేర గట్టెక్కవచ్చని భావించిన కర్షకుల ఆశలపై బొబ్బర, నల్లి తెగుళ్లు నీళ్ల చల్లుతున్నాయి.ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు మిర్చి మార్కెట్ ఆసియాలోనే అతిపెద్ద మిర్చి మార్కెట్ గా ప్రసిద్ధి. తర్వాత వరుసలో తెలంగాణ వరంగల్ మార్కెట్ ఉంటుంది. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వాజేడు మండలంలో మిర్చికి మంచి గుర్తింపు ఉంది. ఇక్కడ రైతులు అన్ని పంటల కంటే ఎక్కువగా మిర్చి పంటే సాగు చేస్తుంటారు. వాజేడు మండల వ్యాప్తంగా చంద్రుపట్ల, ధర్మవరం, అయ్యవారిపేట, పేరూరు, చింతూరు, లింగపేట, ఏడిజర్లపల్లి, చీకుపల్లి, దూలాపురం, జగన్నాధపురం, కొప్పుసూరు, పూసూరు తదితర గ్రామాలలో రైతులు మిర్చి పంట ఈ సంవత్సరం సుమారు 8500 ఎకరాలు సాగు చేస్తున్నారు.

### పెట్టుబడి దోసెడు..దిగుబడి చారెడు

రైతులు ఎర్ర బంగారంగా భావించే మిర్చి ఈ ఏడాది కన్నీరు మిగిల్చే పరిస్థితి నెలకొన్నాయి.తొలుత మిర్చి పంట బాగానే ఉన్నా.. తర్వాత బొబ్బర, నల్లి తెగుళ్ల పంటను దెబ్బతీస్తున్నాయి. ఈ ఏడాది అప్పులు



తెచ్చి మరి రైతులు మిరప సాగు చేస్తున్నారు.నల్లి, బొబ్బర తెగులు రైతుల వెన్నులో వణుకు పుట్టిస్తుంది. తెగుళ్ల సోకడంతో ఆకుముడుచుకుపోయి చేను ఎండు ముఖం పడుతుంది. వేలాది రూపాయలు ఖర్చుపెట్టి, పురుగు మందులు కొనుగోలు చేసి, పిచికారీ చేసిన తెగుళ్ల బెడద తగ్గట్లేదని రైతులు వాపోతున్నారు.మిర్చి పంటకు దిగుబడి భారీగా పడిపోయింది. ఒక ఎకరానికి లక్షల్లో పెట్టుబడి పెట్టిన ఆశించిన స్థాయిలో దిగుబడి రాక రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. పెట్టుబడి దోసెడు..దిగుబడి చారెడుగా మారి రైతులు ఆవేదన చెందుతున్నారు. తెగుళ్ళకు ఎన్ని మందులు పిచికారి చేసిన పంట ఏమాత్రం కోలుకోవట్లేదని, ఈ తెగుళ్లతో నష్టాలు పాలవుతున్న మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

మిర్చి దిగుబడిపై నల్లి ప్రభావం

జీరి అనంతరెడ్డి

మిర్చి రైతు,చెరుకూరు నేను 7 ఎకరాలు మిర్చి పంట వేశాను. పంట దిగుబడి బాగా వస్తాయన్న ఉద్దేశంతో పెట్టుబడి లక్షల్లో భారీగా పెట్టాను. ఈ ఏడాది ధర ఆశించిన స్థాయిలో ఉన్నా కానీ దిగుబడులు తగ్గే అవకాశం ఎక్కువగా ఉంది. నల్లి, బొబ్బర తెగుళ్లతో ఎన్ని మందులు పిచికారీ చేసినా ఫలితం కనిపించట్లేదు.తెగుళ్లతో నష్టం వాటిల్లే అవకాశం ఉంటుందన్నారు

# యంగ్ ఇండియా పాఠశాల పనులు వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి కావాలి

## అంతర్జాతీయ స్థాయి విద్య లక్ష్యంగా యంగ్ ఇండియా గురుకులం

## గురుకుల నిర్మాణ పనుల్లో నాణ్యత, వేగం పాటించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



కొల్లాపూర్ ఫిబ్రవరి 10 : (విజన్ ఆంధ్ర) : జటప్రోలు గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల పనుల నాణ్యత ప్రమాణాలను పాటిస్తూనే, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను పెంట్లవెల్లి మండలంలో జటప్రోలు గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు., కొల్లాపూర్ నియోజకవర్గానికి రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణ పనులు పూర్తి కావాలని సూచించారు. గురుకుల పాఠశాల నిర్మాణ పనులు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, పనుల్లో వేగం పెంచేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమిలో విశాలమైన తరగతి గదులు, పాఠశాల భవనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పాఠశాల నిర్మాణ పనులు ప్రభుత్వం నిర్దేశించిన మ్యాప్, ప్లాన్ ప్రకారమే జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనులు పక్కాగా ప్లాన్ ప్రకారమే సాగేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం ద్వారా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి శిక్షణ లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. భవన నిర్మాణ పనులను వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తూ రోజువారీ నివేదికలు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, ఇంజనీరింగ్ అధికారులు, పెంట్లవెల్లి తాహసిల్దార్, తదితరులు ఉన్నారు.

# శివరాత్రి సందర్భంగా 'ఈశ్వర సర్వేశ్వర' భక్తిగీత ఆవిష్కరణ



పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి10:(విజన్ ఆంధ్ర): రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రూపొందించిన భక్తిగీతం 'ఈశ్వర సర్వేశ్వర'ను బి.ఆర్.ఎస్. ఎల్.పీ. విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద మంగళవారం పేట్‌బషీరాబాద్ తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ భక్తిగీతం జగద్గిరిగుట్టలోని కేదార్నాథ్ ఆలయానికి చెందిన శివ రుద్ర సాధువు మార్గదర్శకత్వంలో రూపొందించబడింది. గీతాన్ని సంతోష్ నిర్మించగా, మంకాల విష్ణు మధుర స్వరంతో ఆలపించారు. శివభక్తి, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా ఈ గీతం రూపుదిద్దుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద మాట్లాడుతూ, భక్తిగీతాలు యువతను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. శివభక్తులందరికీ ముందస్తుగా మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధువు శిష్యులు హనుమంతు, వెంకటేష్, రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ మార్పిడి చికిత్సకు బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద భరోసా

## సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.4 లక్షల ఆర్థిక సహాయం మంజూరు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 ( విజన్ ఆంధ్ర):కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కిడ్నీ మార్పిడి చికిత్స అవసరమైన యువకుడికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద మానవతా హృదయంతో స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) నుంచి రూ. 4 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. 128 చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన రామలక్ష్మి తనయుడు రామ శ్రీహరి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో, బాధిత కుటుంబ పరిస్థితిని పరిశీలించిన వెంటనే ఆయన తక్షణమే స్పందించారు. చికిత్స నిమిత్తం తల్లికి రూ. 2 లక్షలు, కుమారుడికి రూ. 2 లక్షలు చొప్పున మొత్తం రూ. 4 లక్షల సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ వో సి చెక్కులను మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ రఫీ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే తన ప్రధాన లక్ష్యమని, అనారోగ్యం లేదా ఆర్థిక ఇబ్బందులతో బాధపడే ప్రతి కుటుంబానికి ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్ రావు, సాంబయ్య, బసవరాజు, సామ్రాట్‌తో పాటు బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సహాయానికి బాధిత కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కొల్లాపూర్‌లో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**-ఎన్నికల సామగ్రి పంపిణీపై జిల్లా కలెక్టర్ దృష్టి,**

**-కొల్లాపూర్‌లో మున్సిపల్ ఎన్నికల సన్నాహకాలను పరిశీలించిన, పోలింగ్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి,డ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లి ,**

కొల్లాపూర్ ఫిబ్రవరి 10 : (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి అందజేస్తున్న పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు చేశారు.

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026 సందర్భంగా కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డుల పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. లైటింగ్, టాయిలెట్లు, త్రాగునీరు, భోజన ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు సరైన స్థితిలో ఉన్నాయో లేదో సరిచూసుకున్న తర్వాతే పోలింగ్ సిబ్బందికి అందజేయాలని, పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలింపు సమయంలో పోలీస్ ఎస్కార్ట్ వాహనం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. పోలింగ్ అధికారులకు అందజేస్తున్న



మెటీరియల్‌ను స్వయంగా పరిశీలించి, పంపిణీ ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా మైక్రో అబ్జర్వర్‌లు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలని, బ్యాలెట్ పత్రాలను ప్రత్యేక జాగ్రత్తతో చెక్ చేసి ప్యాక్ చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అన్ని ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకోవాలని తెలిపారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా చూడాలని చెప్పారు. పోలింగ్ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మెటీరియల్ సమయానికి అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక డెస్కులను కలెక్టర్ పర్యవేక్షించారు. పీఓ, ఓపీఓలతో కూడిన బృందాల హాజరును సమీక్షించారు. ఆలస్యం లేదా అయోమయం తలెత్తకుండా సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రం మరియు పోలింగ్ కేంద్రాల్లో భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, త్రాగునీరు, విశ్రాంతి గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై కూడా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రహరి గోడ లేక పార్కింగ్ అడ్డాగా మారిన బాపూజీ గ్రంథాలయం....

చిలుకూరు ఫిబ్రవరి 10:( విజన్ ఆంధ్ర) : చిలుకూరు బాపూజీ గ్రంథాలయం అంటే ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే చాలా గొప్ప పేరు ప్రఖ్యాతులు కలిగినటువంటి గ్రంథాలయం నేడు వాహనాలు పార్కింగ్ కు అడ్డాగా మారిందని గ్రామస్తులు చెవులు కోరుకుంటున్నారు, పాత భవనం ఉన్నప్పుడు గ్రంథాలయంలో లోపలికి పాఠకులు మాత్రమే వచ్చేవారని కొందరు మాట్లాడుకుంటున్నారు, ఇటీవల కాలంలో పాత భవనం కూల్చివేసి దాని స్థానంలో కొత్త భవనం నిర్మించారు, కానీ చుట్టు ప్రహరీ గోడలు నిర్మించకుండా వదిలేశారు, గతంలో ఉన్నటువంటి ప్రహరీ గోడ రోడ్డు విస్తరణలో పోయింది,దాని వలన గ్రంథాలయం చుట్టూ ఎటువంటి రక్షణ లేకపోవడం వలన ఎవరు పడితే వాళ్ళు వాహనాలు నిలపడం జరుగుతుంది, ఈ వాహనాల వలన ఎలాంటి సమస్య వస్తుందోనని చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రజలు ఆందోళన చెందుతున్నారు, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రహరి గోడ నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

## అతిరుద్ర మహాయాగం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

గంభీరావుపేట ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో మంగళవారం రోజున అతిరుద్ర మహా యాగం లొ భాగంగా కాశీ విశ్వనాథ మందిర్ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ జోషి గారి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అతి రుద్ర మహాయాగంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా రాజన్న ఆలయ విస్తీర్ణ, అభివృద్ధి పనులు జరగాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణశర్మ తో పాటు వేద పండితులు పాల్గొన్నారు.

# వేధింపులకు గురి చేస్తే సమాచారం అందించాలి



ఆదిలాబాద్, ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర): మహిళలు వేధింపులకు గురైతే సఖి కేంద్రం సిబ్బందికి సమాచారం అందజేయాలని లీగల్ అడ్వైజర్ సంఘమిత్ర, కేసు వర్కర్ నాగమణి సూచించారు. ఆదిలాబాద్‌లోని పలు దుకాణాలలో గృహ హింస చట్టం, పని చేసే చోట వేధింపుల చట్టం, సైబర్ క్రైమ్ వంటి చట్టాలపై మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బాలికలు, యువతులు, మహిళలు వేధింపులకు గురైతే 181, 100, 1930 నంబర్‌కు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామాగ్రీ పంపిణీ కేంద్రం వద్ద మున్సిపల్ కార్మికునికి అనారోగ్యం....

బోధన్, ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రీ పంపిణీ కేంద్రం వద్ద మంగళవారం విధులు నిర్వహిస్తున్న బోధన్ పట్టణ మున్సిపల్ కార్మికుడు, రాకాసిపేట కు చెందిన ఉప్పలం శివ కుమార్ కు ఫిట్స్ రావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. అక్కడే విధుల్లో ఉన్న 108సిబ్బంది ఈఎంటి లక్ష్మణ్, పైలట్ కేశవ్ కుమార్ లు వెంటనే అపస్మారక స్థితిలో ఉన్న కార్మికున్ని మెరుగైన వైద్యం కోసం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి



కొండ మల్లెపల్లి: విజన్ ఆంధ్ర న్యూస్: కొండమల్లేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ మంగళవారం ఆవిష్కరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2005. వి బి జి రామ్ జి చట్టం విత్తన సవరణ బిల్లు ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులు అనుమతించడం ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 10 కేంద్ర కార్మిక సంఘాల్లో రైతు సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు బ్యాంకు ఇన్సూరెన్స్ పబ్లిక్ సెక్టార్ లో పనిచేసే వారి వ్యతిరేకంగా విధానాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గ మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి.రాష్ట్రంలో కార్మికుల ఉద్యోగులు ప్రజలు ప్రజాతంత్ర వాదులు ప్రజా సంఘాలు సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ప్రత్యక్షంగా పాల్గొనాలని ఏఐటియుసి కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమురి మల్లయ్య, ఏఐటియు సి మండల కార్యదర్శి వెంకటయ్య, అమాలి కార్మికులు రామావత్ బాలు, రామస్వామి, రామవత్ సోమల, నాను, శంకర్,శీను, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..

## ఎన్నికల సామాగ్రీ పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్..



బోధన్, ఫిబ్రవరి10 (విజన్ ఆంధ్ర) : నేడు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓటర్లకు సూచించారు. బోధన్ పట్టణంలోని విజయ మేరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి జిల్లా కలెక్టర్ త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పట్టణంలోని 38వార్డులలో నిర్వహించే ఎన్నికలకు 111పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 10మంది జోనల్ అధికారులు, 16మంది ఆర్ఓలు, 16మంది ఏఆర్ఓలు, పిఓలు 155మంది, ఏపిఓలు 155మంది, ఒపీఓ లు 310 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 7నుండి సాయంత్రం 5గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలోకి గుట్కా, పాన్ మసాలాలు, సిగరెట్, అగ్గిపెట్టెలు, సెల్ ఫోన్లు, ద్రవ పదార్థాలు, ఇంకులు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సంయమనం పాటించాలన్నారు. ఎన్నికలు పకడ్బందీగా, సవ్యంగా జరిగేందుకు రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఆమె వెంట మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్లు విఠల్, సాయిలు, శశిభూషణ్, గంగాధర్, డిఈ యోగేష్ సిబ్బంది ఉన్నారు.


# గల్ఫ్ లో మృతి చెందిన పోతుగల్ వాసి కుటుంబానికి ఆది శేఖర్ మానవతా సహాయం

## గల్ఫ్‌లో మృతి చెందిన పోతుగల్ వాసి కుటుంబానికి ఆది శేఖర్ మానవతా సహాయం



విజన్ ఆంధ్ర , ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన పిట్ల దేవరాజు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం బహ్రెయిన్‌లో పని చేస్తుండగా గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దేవరాజు అకాల మరణంతో ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ 12వ వార్డు మెంబర్ ఆది శేఖర్ మానవతా దృక్పథంతో బియ్యం సహాయాన్ని అందించారు. కష్టకాలంలో తోడుగా ఉండడమే నిజమైన సేవ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, వార్డు సభ్యులు గీస అనిత శ్రీనివాస్, కీసర లాస్య నవీన్, చెప్పురి శ్రీనివాస్, బాలయ్య, రాజయ్య, బుస కుమార్, నాంపల్లి రాజయ్య తదితరులు పాల్గొని దేవరాజు కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గ్రామ పెద్దలు, స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. దేవరాజు ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్తులు ప్రార్థించారు.

# టీబీ వ్యాధిపై రోగులకు ఎక్స్ రే క్యాంపు



నార్నూర్,ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని మారపాగూడ గ్రామపంచాయతీ పరిధిలోని ఇలాస్ నగర్ లో మంగళవారం ప్రభుత్వ దవాఖాన వైద్య సిబ్బందితో టీబీ రోగుల కోసం ఎక్స్‌రే క్యాంపు నిర్వహించడం జరిగిందని డాక్టర్ రాంబాబు అన్నారు. ఈ ఎక్స్‌రే సెంటర్ ద్వారా టీబీ రోగులను గుర్తించి,వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్ దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్రా జన్నాబాయి రాహుల్, ఎన్ టి ఎస్ లక్ష్మణ్, రేడియో గ్రాఫర్ అరుణ కుమార్, దయానంద్, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక ఏ ఎన్ ఎం విమల, హెల్త్ అసిస్టెంట్ ఆడే దినేష్, అంగన్వాడీ టీచర్ సురేఖ,ఆశా కార్యకర్త,గ్రామ ప్రజలు, టీబి రోగులు,తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లపై పార్టీ సమావేశం

చిలుకూరు ఫిబ్రవరి 10:( విజన్ ఆంధ్ర ): ఈనెల 15వ తారీఖున మహాశివరాత్రి పండుగ సందర్భంగా చిలుకూరు గ్రామంలో చెన్నకేశవ ఆలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జాతరకు సంబంధించి ఏర్పాట్ల గురించి చర్చించడానికి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నాగయ్య, అల్లి ఉపేందర్, షేక్ షాకీర్ బాషా, బెల్లంకొండ వేలాద్రి, షేక్ పాషా, కొండ అన్నపూర్ణ, రాజు, పిల్లుట్ల వెంకయ్య,సిద్దెల ప్రభాకర్, గుండు వీరస్వామి లు పాల్గొని జాతరలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు..

# డాక్టరేట్ పట్టా పొందిన బేతవోలు గ్రామానికి చెందిన సౌమ్య...



చిలుకూరు ఫిబ్రవరి 10:( విజన్ ఆంధ్ర ): చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన పోరండ్ల ఉపేందర్ సంజన కుమార్తె అయిన పోరండ్ల సౌమ్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందాలని పత్రికా ప్రకటనలో తెలియజేశారు, వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఈమె చదువు మీద మక్కువతో వివాహం అయిన తర్వాత కూడా అగ్రికల్చర్ యూనివర్సిటీ హైదరాబాదు నుండి డిగ్రీ,పీజీ మరియు పీహెచ్డీలు పూర్తి చేసి ఇదే యూనివర్సిటీలో సాయిల్ సైన్స్ సబ్జెక్టులో సీనియర్ అజ్ఞాపకురాలు డాక్టర్ శ్యామల గారి పర్యవేక్షణలో డాక్టర్ రెడ్డి పట్టా పొందినట్లు తెలిపారు, సోమవారం కాలేజీలో జరిగిన స్నాతకోత్సవం సభలో భర్త శ్రీకర్ కుమారుడు శ్రీయాన్స్ ల తో కలిసి కాలేజీ విసి అయిన అల్దాస్ జానయ్య చేతుల మీదుగా పట్టా అందుకున్నారని తెలిపారు, ఇటీవల హుజూర్నగర్ పట్టణంలో నూతనంగా మంజూరైన అగ్రికల్చర్ కాలేజీలో కాంట్రాక్టర్ అధ్యాపకురాలుగా ఈమె పనిచేస్తున్నారు, ఈ సందర్భంగా ఏమను పలువురు గ్రామస్తులు అభినందించారని తెలిపారు

# సామాజిక సేవలో సంఘాలు ఆదర్శంగా నిలవాలి -- ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద

## నాయీ బ్రాహ్మణుల సేవా సంఘ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని భరోసా



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): సమాజ సేవ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సంక్షేమ సంఘాలు మరింత చురుకుగా పాల్గొని ఆదర్శంగా నిలవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్, ఎమ్మెల్యే శ్రీ కె.పీ. వివేకానంద పిలుపునిచ్చారు. మంగళవారం పేట్బషీరాబాద్లోని తన క్యాంప్ కార్యాలయంలో దుండిగల్-- గండిమైసమ్మ మండల నాయీ బ్రాహ్మణుల సేవా సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చిట్కుల అశోక్ నాయీ, ప్రధాన కార్యదర్శి చిటుకుల రాజు నాయీ, ఉపాధ్యక్షులు సాయి నాయీతో పాటు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నాయీ బ్రాహ్మణుల సేవా సంఘం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సంఘాలు ముందుండి పనిచేస్తే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయీ (చీఫ్ సెక్రటరీ), వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ, చైర్మన్ జె. రవీందర్ నాయీ, మాజీ అధ్యక్షులు ఏ. రేణయ్య నాయీ, మహిళా అధ్యక్షురాలు మైలారం పద్మ నాయీ, పోచంపల్లి కృష్ణ నాయీ, బోరంపేట్ పరుశు రామ్ నాయీ, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్ నాయీ, చింటూ నాయీ, మల్లంపేట్ అధ్యక్షులు విజయ్ నాయీ, అనిల్ నాయీ, రవికాంత్ నాయీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పోనివ్వం -- పేద వ్యాపారులకు కాంగ్రెస్ భరోసా

## ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలంలో రెండు రోజుల్లో శాశ్వత దుకాణాల ఏర్పాటుకు చర్యలు: కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ డివిజన్ నుంచి కూకట్పల్లి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలోని చెరువు గట్టు ప్రాంతంలో జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద వ్యాపారులను ఇటీవల హైడ్రా అధికారులు ఖాళీ చేయించి, వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ స్థలాన్ని చూపించిన విషయం తెలిసిందే. అయితే, ఆ ప్రత్యామ్నాయ స్థలంపై కొంతమంది కావాలనే వివాదాలు సృష్టించడంతో వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడడంతో బాధిత వ్యాపారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని ఆశ్రయించారు.

ఈ సందర్భంగా స్పందించిన హన్మంత్ రెడ్డి సంబంధిత రెవిన్యూ, మునిసిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాలకు ఈ చిన్న వ్యాపారాలే ఏకైక జీవనాధారమని, వారి ఉపాధితో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా చూపించిన స్థలం పూర్తిగా ప్రభుత్వ స్థలమేనని పేర్కొన్న ఆయన, అక్కడ ఉన్న అనవసర అభ్యంతరాలను వెంటనే తొలగించి రెండు రోజుల్లోనే పేద వ్యాపారులకు శాశ్వతంగా దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

అభివృద్ధి పేరుతో పేదల కడుపు కొట్టే విధానాన్ని కాంగ్రెస్ పార్టీ సహించదని హన్మంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు కూడా అవసరమేనని పేర్కొంటూ, ఉపాధి రక్షణతో పాటు అభివృద్ధి పనులు సమతుల్యంగా సాగాలని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాన్ని వెల్లడించారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ని నేరుగా కలిసి పేద వ్యాపారుల తరఫున పోరాడతామని కూడా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాస్తో పాటు బాధిత వ్యాపారులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- ➔బైక్ ర్యాలీతో పిలుపునిచ్చిన సిఐటియు
- ➔బాచుపల్లిలో ఘనంగా ముగింపు సభ
- ➔నాలుగు లేబర్ కోడ్లతో కార్మిక హక్కులపై దాడి
- ➔బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కార్యదర్శి ఎర్ర అశోక్



బాచుపల్లి, ఫిబ్రవరి 10: (విజన్ ఆంధ్ర): 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని సిఐటియు మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర అశోక్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రగతి నగర్ సుందరయ్య భవన్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ అలీఫ్ ఇండస్ట్రియల్ ఏరియా, బాచుపల్లి రోడ్డు, బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా మీదుగా సాగి బాచుపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ముగింపు సభతో ముగిసింది. ఈ సభకు సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర అశోక్ మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్ల అమలుతో భారత కార్మికవర్గానికి ఇది చీకటి రోజుగా మారిందని అన్నారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 2019, 2020 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తి భద్రత--ఆరోగ్యం--పని పరిస్థితుల కోడ్లను చట్టాలుగా తీసుకువచ్చిందని తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మికుల తీవ్ర పోరాటాల కారణంగా గత ఐదేళ్లుగా ఈ లేబర్ కోడ్లను అమలు చేయలేకపోయిన కేంద్ర ప్రభుత్వం, మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ వత్తిడికి లోబడి వీటిని అమలు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసిందని విమర్శించారు. కార్మికులను బ్రిటిష్ పాలన నాటి కట్టు బానిసలుగా మార్చే కుట్రగా ఈ లేబర్ కోడ్లను అభివర్ణించారు. కార్మికవర్గం అనేది సరుకు కాదని, 8 గంటల పని, కనీస వేతనం, వారాంతపు సెలవు వంటి హక్కులు ప్రపంచవ్యాప్తంగా కార్మిక పోరాటాల ఫలితంగా సాధించబడ్డాయని గుర్తు చేశారు. స్వాతంత్ర్యానంతరం కార్మిక ఉద్యమాల వల్లే పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, బోనస్, ప్రసూతి సెలవులు వంటి అనేక సంక్షేమ చట్టాలు అమలులోకి వచ్చాయని తెలిపారు. కానీ నేటి కేంద్ర ప్రభుత్వం ఈ హక్కులన్నింటినీ ధ్వంసం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడిన సిఐటియు సీనియర్ నాయకులు వెంకట్రామయ్య, మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, లేబర్ కోడ్లతో కనీస వేతనం, ఓవర్టైం జీతం, పని భద్రత, ఆరోగ్యం వంటి హక్కులు పూర్తిగా హరించబడుతున్నాయని చెప్పారు. 8 గంటల పని విధానానికి బదులు 12 గంటల పని విధానం తీసుకురావడం కార్మికులపై దాడి అని అన్నారు. మహిళా కార్మికులను రాత్రి షిఫ్టుల్లో బలవంతంగా పనిచేయించే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులకు సంపూర్ణ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్లను తిప్పికొట్టేందుకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బాల మాట్లాడుతూ, ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కెవిపిఎస్ సామాజిక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ఎల్లమ్మ, పెంటయ్య, పి. స్వామి, నాగ శేషు, మద్దిలేటి, పి. నరసింహ, భిక్షపతి, శీను, లక్ష్మి, రాములు, శేఖర్, నాగలక్ష్మి, లింగమ్మ, మధు, చెన్నయ్య, మనీ, తిరుపతి, మైపాల్, సుజాత, ఝాన్సీ, శంకర్ తదితర సిఐటియు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ లో మరిగిన నూనెతో తినుబండరాలు తయారీ

- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- పట్టించుకోని సంబంధిత అధికారులు

నర్సాపూర్ 8 ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ దౌల్తాబాద్ పట్టణంలో చౌకనూనెతో నిత్యం పిల్లలు తినే తినుబండరాలు ఎలాంటి అనుమతులు లేకుండా తయారీ చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా పని చేసుకోవడం చేతగాక ఏదో చెడు ఆలోచనతోటి నాణ్యతలేని నూనె పిండి లతోటి చిన్నపిల్లలు తినే తినుబండరాలు తయారు చేస్తూ మండల్ లోని ఇరు గ్రామాలకు తిరుగుతూ కిరాణా షాపులలో సప్లై చేస్తూ తక్కువ ధరలకే తినుబండరాలు అమ్ముతు తప్పుడు ప్రచారాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరు.అంతేకాకుండా ప్రజలకు ఈ మధ్యకాలంలో లేనిపోని రోగాలు వాపోతున్నాయి.కండ్లపస్కులు పక్షవాతము కీళ్ల నొప్పులు బీపీ షుగర్ లాంటి వ్యాధులు వ్యాపించి తీవ్ర ఇబ్బందులు నెలకొంటున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యతలేని తినుబండరాలు తయారు చేసే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉచిత కంటి పరీక్షలు



కాగజ్ నగర్ ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం లోని తుమ్మిడి హెట్టి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అను ఆప్టికల్స్ కౌటాల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్నా వాళ్లకు కళ్ళ అద్దాలు, మందులు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ దినేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం వినోద్,టీచర్లు సురేఖ,సంధ్యారాణి పాల్గొన్నారు,

# మానవపాడులో రైల్వే హాల్ట్ ఏర్పాటు చేయాలి

**రైల్వే జీఎం కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే విజయుడు**



అలంపూర్ ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు అధ్వర్యంలో మంగళవారం మానవపాడు గ్రామ రైతు సంఘం, రైతులు,గ్రామ ప్రజలు మానవపాడు మండల కేంద్రం అండర్ రైల్వే బ్రిడ్జి దగ్గర పాత రైల్వే స్టేషన్ కాకుండా కొత్తగా రైల్వే స్టేషన్, రైల్వే హాల్ట్ ఏర్పాటు చేయాలని రైల్వే జీఎంకి అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు, మానవపాడు గ్రామ రైతు సంఘం, గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు.

## నేడు బాన్సువాడ మున్సిపల్ ఎన్నికలు

బాన్సువాడ ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర). నేడు బాన్సువాడ మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుండి 5 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. 19 వార్డుల్లో 39 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాన్సువాడ మున్సిపాలిటీలో 24 వేల ఒక 188 మంది ఓటర్లు ఉండగా పురుషులు 11578 కాగా, స్త్రీలు 12 వేల 599 మంది, ఇతరులు11 మంది ఉన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు ఈ ఎన్నికల్లో తలపడుతున్న నేపథ్యంలో ప్రజలు ఎవరిని విజేతగా నిలుపుతారో మరి ఈనెల 13 వరకు వేచి ఉండాల్సిందే మరి.

# ముస్తాబాద్‌లో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ అవగాహన కార్యక్రమం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలంలోని శివకేశవ ఆలయాల ఆవరణలో ఎస్‌బీఐ బ్యాంక్ పోతుగల్ శాఖ, ముస్తాబాద్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ వీక్ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బ్యాంకింగ్, బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (రూ.436), ప్రధానమంత్రి సురక్ష యోజన (రూ.20), అటల్ పెన్షన్ యోజన, సమృద్ధి యోజన, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాల వివరాలను వివరించారు. అలాగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీని ఎవరికీ తెలియజేయకూడదని, డిజిటల్ అరెస్టుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని, బ్లూ కలర్‌లో ఉండే ఏపీకే ఫైల్స్ యాప్‌లను ప్రెస్ చేయవద్దని, అనుమానాస్పద ఆన్‌లైన్ యాప్‌లను డౌన్లోడ్ చేయవద్దని హెచ్చరించారు. బ్యాంక్ ఖాతాదారుల గుర్తింపు, చిరునామా ధృవీకరణకు కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, ఒకసారి కేవైసీ పూర్తి చేస్తే ఇతర ఆర్థిక సంస్థల్లో పదేపదే చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. కేవైసీ అప్డేట్ పేరుతో వచ్చే నకిలీ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటీపీ లేదా పాస్‌వర్డ్ అడగవని స్పష్టం చేశారు. అలాగే బ్యాంక్ ఖాతాను ఇతరులకు వినియోగించేందుకు ఇవ్వకూడదని, అక్రమ లావాదేవీలు జరిగితే ఖాతాదారుడే చట్టపరంగా బాధ్యుడవుతాడని, కఠినమైన శిక్షలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి, ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ కుమార్ రెడ్డి, వార్డు సభ్యులు, పోతుగల్ ఎస్‌బీఐ శాఖ మేనేజర్ శ్రీకాంత్, ఆర్ఎం వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75వ ప్లాటినం జూబ్లీ వేడుకలు

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపనకు 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్లాటినం జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 13వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి ప్రత్యేక ఆహ్వాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 75 సంవత్సరాలుగా విద్యా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు, విద్యార్థులకు మార్గనిర్దేశం చేయనున్నారు. ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు గ్రామ విద్యా చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమంగా నిలవనున్నాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లాటినం జూబ్లీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని గ్రామ ప్రజలను, పూర్వ విద్యార్థులను నిర్వాహకులు కోరారు.

# బాలయ్య నగర్‌లో రేణుక ఎల్లమ్మ దేవి జాతరలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు

- 22వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ
- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్ష



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10:(విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో 22వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలలో భాగంగా మంగళవారం జరిగిన ప్రధాన ఎల్లమ్మ జాతర కార్యక్రమానికి స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆలయానికి వచ్చిన కూన శ్రీశైలం గౌడ్ రేణుక ఎల్లమ్మ దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, గత 22 సంవత్సరాలుగా నిరంతరంగా రేణుక ఎల్లమ్మ దేవి వార్షికోత్సవాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు, కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి జాతరను విజయవంతం చేశారు.

# వైభవంగా బాలయ్య నగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 22వ వార్షికోత్సవ జాతర

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 22వ వార్షికోత్సవ జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అమ్మవారి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా జీవించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు సిద్దనిల సంజీవరెడ్డి, బట్ట పాల కృష్ణ, మైసిగారి శ్రీనివాస్, హమ్మి రెడ్డితో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతర మహోత్సవాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల సమయపాలనతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధిస్తారు




## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

## పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

అచ్చంపేట ఫిబ్రవరి 10 ( విజన్ ఆంధ్ర ) : విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల సమయపాలనతో చదువుకుంటే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధిస్తారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు మంగళవారం అచ్చంపేట పట్టణంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని ఇందులో భాగంగా గిరిజన విద్యార్థులకు అనేక రకాలుగా సదుపాయాలు కల్పిస్తుందని విద్యార్థులు ప్రభుత్వ అందించే విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు పరీక్షలపై అవగాహన ఒత్తిడి నిర్వహణ సమయపాలన భయాన్ని అధిగమించడం మరియు భవిష్యత్తు కెరీర్ మార్గదర్శకం గురించి ఎమ్మెల్యే తగు సూచన సలహాలు విద్యార్థులకు అందించారు విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని ప్రతిరోజు ప్రణాలకు ప్రకారం చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని ఆయన అన్నారు పరీక్షల భయాన్ని దూరం చేసుకునేందుకు పునర్విమర్శ మార్క్ టెస్ట్ లు టీచర్ల మార్గదర్శనం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా కెరీర్ గైడెన్స్ పై మాట్లాడుతూ తమ ఆసక్తి ప్రతిపకు అనుకూలంగా భవిష్యత్తు లక్ష్యాలను ఉంచుకోవాలని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు లక్షల సాధన పై దృష్టి పెట్టేందుకు ఈ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు విద్యాధికారులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ముధోల్ లో గ్రామ సభ

ముధోల్:10ఫిబ్రవరి(విజన్ ఆంధ్ర న్యూస్) మండల కేంద్రమైన ముధోల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ షబానా - ఏజాజోద్దీన్ అధ్యక్షతనలో గ్రామ సభ నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయతీ ఈవో అన్వ ర్ అలీ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టే అభివృద్ధి ఎ జెండా పనుల పైన చదివి వినిపించారు. గ్రామంలోని వారసంతలో వాటర్ ట్యాంక్ సమస్య, జటా శంకర ఆలయ వద్ద విద్యుత్ సమస్యలు నెలకొన్నాయి. గ్రామంలోని ఆయా వార్డులలో వచ్చే వేసవి దృశ్య బోరు మోటార్లను వేయించడం జరుగుతుందన్నారు. ముధోల్ స్మశాన వాటిక నుండి బేకరీ, బట్టి గల్లి, పండర్ పూరి హోటల్ వరకు నూతన కల్వర్టును ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ముఖ్యంగా వేసవి కాలదృశ్య ఆయా కాలనీలో తాగునీటి సమస్య లేకుండా బోరు మోటార్లను వేయించాలన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేశారు. ఇతరత్రా సమస్యలను పంచాయతీకి సమకూరే ఆదాయాన్ని బట్టి పనులను సాగించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లవ కుమార్ మాట్లాడుతూ.. మండల కేంద్రానికి 97 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వాటిలో 38 ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ప్రారంభం కాలేదని తెలియజేశారు. ఇండ్లను నిర్మించుకోలేని లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆయా వార్డుల సభ్యులు గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేలా చూడాలని కోరారు. ఏవో రచన మాట్లాడుతూ గ్రామంలోని రైతులకు ప్రభుత్వం రూపొందించిన యూరియా యాప్ పట్ల రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సబ్సిడీ ద్వారా వచ్చే విత్తనాలు, వ్యవసాయ పరికరాలపై రైతులకు అందే విధంగా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మనోజ్, మిషన్ భగీరథ ఏఈ హరి చందన, ఏఈవో సందేశ్, ఉప సర్పంచ్ లావణ్య, వార్డు సభ్యులు ధర్మపురి రాణి, అజీజ్ విశ్వంబర్, లక్ష్మి, ముత్తవ్వ, లక్ష్మి,నాయకులు కోరి పోతన్న, సాయినాథ్, ధర్మపురీ శ్రీనివాస్, పోతన్న, ఇమ్రాన్ ఖాన్, విష్ణు,సతీష్, బాలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర)

## సీనియర్ వృషభరాజుల బండలాగుడు పోటీల విజేతలు



అలంపూర్ ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర) : శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి 2026 సంవత్సరం బ్రహ్మోత్సవాలకు(జాతరకు) అలయ కమిటి అధ్వర్యంలో ఫిబ్రవరి 10 మంగళవారం నిర్వహించిన సీనియర్ వృషభరాజుల బండలాగుడు పోటీల్లో విజేతలుగా మొదటి బహుమతి రూ. 100016/

కాసనేన్ని రాజా చౌదరి గన్నవరం ఉవల్లభనేని మోహన్ రావు కు చెందిన ఎద్దులు విజయవాడ క్రిష్ణ జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము.(మోదటి బహుమతి దాతలు గంగపుత్రులు రూ 100016/అయిజ)

రెండవ బహుమతి రూ.70016/ బోరెడ్డి కేశవరెడ్డి కు చెందిన ఎద్దులకు పెద్దకోటాల గ్రామము నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము( బహుమతి దాతలు పత్తి జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ అయిజ),

మూడవ బహుమతి 50016/రామక్రిష్ణ రెడ్డి కు చెందిన ఎద్దులకు కు (బహుమతి దాతలు టిపిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షవలి అచారి,ఇ.సురేష్ గౌడు(న్యాయవాది)కాంగ్రేస్ పార్టి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు రూ. 50016/).

నాల్గవ బహుమతి రూ.30016/ కాసనేన్ని రాజా చౌదరి గన్నవరం ఉ తిరుపాల్ రెడ్డి కి చెందిన ఎద్దులు మేడిమకల పల్లే గ్రామము అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము (బహుమతి దాతలు రూ. 30016/ సియం సురేష్ బిఆర్ఎస్ పార్టి నాయకులు)

ఐదవ బహుమతి రూ.20016/ఇంద్రసేన రెడ్డి కి చెందిన ఎద్దులు గోరంట్ల గ్రామము నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము (బహుమతి దాతలు 20016/అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి),ఇట్టి బహుమతులను దేవస్థానం కమీటి అధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమీటి సభ్యులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోలూర్ లో తీరనున్న దాహం కష్టాలు

## -నూతన బోరు బావికి భూమిపూజ



తానూర్,ఫిబ్రవరి 10 ఒవిజన్ ఆంధ్ర): మండలంలోని కోలూర్ గ్రామంలో వేసవి దృష్ట్యా ఎదురవుతున్న తాగునీటి ఎద్దడిని నివారించేందుకు స్థానిక సర్పంచ్ బొడ్కె మాధవ్ రావు కీలక అడుగు వేశారు, గ్రామస్తుల అవసరాలను గుర్తించి, మంగళవారం నాడు నూతన బోరు బావి తవ్వకానికి శ్రీకారం చుట్టారు,

?ఈ సందర్భంగా సర్పంచ్ మాధవ్ రావు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి బోరు తవ్వకాన్ని ప్రారంభించారు, వేసిన బోరులో తాగునీరు పుష్కలంగా పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,దీనివల్ల గ్రామంలో త్వరలోనే నీటి కష్టాలు తీరనున్నాయి,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఇంటికీ తాగునీరు అందడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు, అధికారుల సమన్వయంతో పనులన్నీ త్వరగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు,

నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కారోబారి నర్సారెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



పినపాక, ఫిబ్రవరి 10, (విజన్ ఆంధ్ర): పినపాక మండలం భూపాలపట్నం ప్రాథమిక పాఠశాలలో హెల్త్ హెచ్ఐఓ హనుమంతు ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. సర్పంచ్ తోలేం స్వప్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. శరీరంపై రాగి రంగు మచ్చలు ఉండి స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సకాలంలో చికిత్స పొందితే కుష్ఠు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని విద్యార్థులకు వివరించారు. దీర్ఘకాలికంగా ఎవరికైనా మచ్చలు ఉంటే వైద్యులకు తెలపాలన్నారు.

# 11న పాఠశాలలకు సెలవు..

గద్వాల ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు ఈనెల 11న పోలింగ్ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు డిఈఓ విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ నుంచి పెద్ద సంఖ్యలో ఉ పాధ్యాయులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నందున ప్రభుత్వం సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. 11న సెలవు ప్రకటించడంతో ఈనెల 14న రెండవ శనివారం యధావిధిగా పాఠశాలలు నిర్వహించనున్నట్లు డీఈవో పేర్కొన్నారు.

# చిన్న పత్రికలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

కడప,ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర)రాష్ట్రం లోని చిన్న పత్రికల మనుగడ కోసం, అందులో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రెడిటేషన్లు మంజూరు చేయాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్యోతి జార్జి,నాగెండ్ల వెంకట సుబ్బా రెడ్డి లు కోరారు. మంగళ వారం కడపలో వారు మాట్లాడుతూ.. అందరికీ న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం కొన్ని నిబంధనలు సడలించి అక్రెడిటే షన్లు మంజూరు చేయాలని జర్నలిస్టులు కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ ఎప్పటి కప్పుడు వార్తలు ప్రచురి స్తున్నప్పటికీ, నిబంధనల పేరిట ఆయా పత్రికలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. చాలా కాలం నుండి జర్నలిస్టులుగా పని చేస్తున్న వారికి కొన్ని సడలింపులు ఇచ్చి అక్రెడిటేషన్ల మంజూరు చేయాలని కోరారు. ఆన్ లైన్ లో పేర్లు రిజిస్టర్ చేసుకున్న విలేకరుల విషయంలో జిల్లా సర్వోన్న తాధి కారి, అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్ రెండవ విడతలో తగు న్యాయం చేయాలని కోరారు.



## వంట గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉంచాలి

### - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నిజామాబాద్ ఫిబ్రవరి 10 :( విజన్ ఆంధ్ర) పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని వంట గ్యాస్ సిలిండర్లు వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ గ్యాస్ ఏజెన్సీల డీలర్లను ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. రంజాన్ మాసం సందర్భంగా డిమాండ్ కు అనుగుణంగా వంట గ్యాస్ సిలిండర్లు వినియోగదారులకు అందించేందుకు వీలుగా ముందస్తుగానే సరిపడా స్టాక్ ను తెప్పించుకోవాలని సూచించారు. వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, గ్యాస్ సిలిండర్ల పంపిణీ తీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, అధికారులు అరవింద్ రెడ్డి, రవి రాథోడ్, ఏజెన్సీల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మాసబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ

మాసబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈరోజు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ మరియు వెల్కం పార్టీ చాలా ఘనంగా జరిగింది .ఈ యొక్క ఫేర్వెల్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుడు మరియు టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి .కృష్ణ యాదవ్ గారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల యొక్క భవిష్యత్తు బంగారంలా ఉండాలని సివిల్ ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకు హైదరాబాదులో చాలా అవకాశాలు ఉన్నాయి అని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో కూడా వాళ్లకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని చెప్పారు. తాను కూడా మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల కరతాల ధ్వనుల మధ్య చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ మరియు సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి అయిన డాక్టర్ సి.వి.వి ప్రసాద్ గారు , సివిల్ ఇంజనీరింగ్ సీనియర్ లెక్చరర్ వీర్ల కృష్ణ గారు, ట్రైనింగ్ ఆఫీసర్ సుదర్శన చారి గారు మరియు వివిధ విభాగాల అధిపతులు సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లాల్.పి4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### అన్ని ప్రమాణికాల్లో జిల్లా 100% పురోగతిని సాధించాలి

కడప, ఫిబ్రవరి 9 : (విజన్ ఆంధ్ర) దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న పీ4 కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయడంతో పాటు అన్ని శాఖలు అన్ని పేరామీటర్లలో.. వందశాతం పురోగతిని సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

సోమవారం రాష్ట్ర రాజధాని అమరావతి నుండి..జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల సమీక్షతో పాటు 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన కార్యాచరణపై సంబంధిత కార్యదర్శులు, మంత్రులతో కలిసి.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు.

సాయంత్రం ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాలో పేదరిక నిర్మూలనకు చేపడుతున్న పీ4 లక్ష్యాన్ని 2029 నాటికి సాకారం చేసేలా జిల్లాలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఆశయం మేరకు.జిల్లాలో పీ4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు డిఆర్డీఏ, మెప్మా, వయోజన విద్య మొదలైన శాఖలు సమన్వయంతో సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో సంపూర్ణ అక్షరాశ్యత శాతాన్ని సాధించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై జిల్లా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి.. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాలకు ఆదాయ వనరులను కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు.

ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, ఫైళ్ళ భద్రత కోసం.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ నెల 15వ తేదీ నుండి ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి కార్యాలయం నుండి మండల, గ్రామ స్థాయి కార్యాలయాల వరకు.. అఫీషియల్ కరస్పాండెన్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు, మెమోలు, అన్ని రకాల కార్యకలాపాలకు సంబంధించి ప్రతి డాక్యుమెంట్ ను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతి శాఖ వారి పరిధిలోని డివిజన్, మండల, గ్రామ స్థాయిలో అన్ని కార్యకలాపాలకు సంబంధించిన డేటాను స్కాన్డ్ డాక్యుమెంట్ రూపంలో భద్రపరచాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని అంశాల్లో కూడా. జాతీయ స్థాయిలో జిల్లా మంచి స్థానంలో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా అన్ని పేరామీటర్లలో 100% పురోగతిని సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హాజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, డిఆర్డీఏ, మెప్మా, డ్వామా పిడీలు రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, ఆదిశేషారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, ఎల్డిఎం జనార్దనం వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

### డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్, అదనపు కలెక్టర్, అబ్జర్వర్

నిజామాబాద్, ఫిబ్రవరి 10 : (విజన్ ఆంధ్ర )మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రి తో సిబ్బంది తరలింపు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై ఇప్పటికే అన్ని కసరత్తులు పూర్తి చేశామని అన్నారు.

మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11న జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి వేర్వేరుగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థకు సంబంధించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు, బోధన్ మున్సిపల్ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ అయిన విజయ మేరీ హైస్కూల్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు.

ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా అంకితభావంతో కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా పక్కాగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఓటింగ్ సందర్భంగా గోప్యతను కాపాడేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నందున, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. పోలింగ్ బూత్ లలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలను ఎంతమాత్రం ఉపేక్షించవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రతి పీ.ఎస్ లో ఓటర్లకు సహకరించేలా బీ.ఎల్.ఓలతో కూడిన హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా నిఘా బృందాలు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేస్తున్నాయని తెలిపారు. ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. గడువు లోపు పోలింగ్ కేంద్రం లోనికి చేరుకున్న ఓటర్లకు సాయంత్రం 5.00 గంటలు దాటిన తరువాత కూడా టోకెన్లు జారీ చేసి, ఓటు వేసేందుకు అవకాశం కల్పించామన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని అన్నారు.

ఇదిలాఉండగా, అదనపు కలెక్టర్ అంకిత్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి భీంగల్, ఆర్మూర్ పట్టణాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి, చెక్ లిస్టు ప్రకారం సామాగ్రి అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. అనంతరం అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకొని ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును నిశిత పర్యవేక్షణ జరిపారు. వీరి వెంట సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, అధికారులు ఉన్నారు

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర) 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రేపు బుధవారం 11వ తేదీ జరగనున్న పోలింగ్ రోజున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఎన్నికల కోసం నోటిపై చేయబడిన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములుగా ప్రతి ఓటరు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం బాలికల విద్యను ప్రోత్సహిద్దాం



పెన్ పహాడ్, ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర) : బాల్య వివాహాలను నిర్మూలించి బాలికల విద్యను ప్రోత్సహించాలని గ్రామ సర్పంచులు ఇటికాల శ్రీనివాస్ అనుములపూరి నాగయ్య, సంకరమర్రి నిరంజన్ రెడ్డి, అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెన్ పహాడ్, మాచారం, అనంతారం, అనాజిపురం, దోస పహాడ్, నాగుల పహాడ్, అన్నారం, అన్నారం బ్రిడ్జి, పొట్లపహాడ్, సింగారెడ్డి పాలెం గ్రామాలలో జస్టిస్ చిల్డ్రన్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో బాల్యవివాహాలు నిర్మూలనపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మించడంలో భాగస్వాములు అవుతావని, మా గ్రామాలలో బాల్య వివాలు జరగకుండా చూస్తామని చూస్తామని వారనన్నారు ఈ సందర్భంగా ఎయిడ్ ఎన్జీవో మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న మాట్లాడుతూ 2006 బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు లోపు ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే చట్ట ప్రకారం నేరం పెళ్లిళ్లు ప్రోత్సహించిన వారికి, పాల్గొన్న వారికి లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విద్యాధర్, జానీ, సందీప్, భవాని, శ్రవణ్, నాగేశ్వరరావు, మాజీ ఆర్మీ సైనికుడు ఏపూరి నగేష్, ఎయిడ్ సి ఎస్ ఎం అలేందర్, గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రెండు గంటల్లో చేదించిన దొంగతనం కేసు, నిందితుడి అరెస్ట్

జైనథ్, ఫిబ్రవరి 10, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలో జరిగిన ఇంటి దొంగతనం కేసును జైనథ్ పోలీసులు రెండు గంటల్లోనే చేదించి, దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలను 100 శాతం తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, సాత్నాల మండలం కెనాల్ మేడిగూడ గ్రామానికి చెందిన నిందితుడు గుమ్మడి రవీందర్ (32) కూలి పని చేస్తూ మద్యానికి బానిసై ఖర్చుల కోసం డబ్బులు అవసరమై అదే గ్రామంలో నివసించే బరపటి వెంకటి ఇంటిని లక్ష్యంగా చేసుకొని దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది.

ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో నిందితుడు ఇంటిలోకి చొరబడి బీరువా తాళం తీసి అందులో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దొంగలించి తన ఇంటి వద్ద మట్టిలో దాచిపెట్టాడు.

దొంగతనం విషయం వెలుగులోకి రావడంతో వెంటనే జైనథ్ పోలీస్ స్టేషన్ నందు 34/2026 అండర్ సెక్షన్ 331(3),305 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి, వెంటనే రంగంలోకి దిగిన జైనథ్ పోలీసులు గ్రామంలో విచారణ చేపట్టి అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు విచారణలో తేలింది అన్నారు.

అనంతరం అతని ఇంటి సమీపంలో మట్టిలో దాచిన ఆభరణాల డబ్బాను వెలికితీసి తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసిన ఆభరణాల్లో:

బంగారు ఆభరణాలు సుమారు 3 తులాలు

వెండి ఆభరణాలు సుమారు 50 తులాలు

రాగి వస్తువులు సుమారు 8 తులాలు

మొత్తం దొంగలించిన వస్తువులు విలువ రూ 5,04,500/-

ఈ దొంగతనం కేసును రెండు గంటల్లోనే చేదించి, దొంగిలించిన ఆస్తిని 100 శాతం రికవరీ చేసిన జైనథ్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ అభినందించారు. ప్రజల భద్రత కోసం ఇదే విధంగా అప్రమత్తంగా పని చేయాలని సూచించారు.

ప్రజలు తమ ఇళ్లలో విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

ఈ కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించిన జైనథ్ సిఐ జి శ్రావణ్ ను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# చెక్కు పంపిణీ

పెన్ పహాడ్, ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో రైతు దొంత గాని నాగయ్య 2025 జులై 10వ తేదీన విద్యుత్ షాక్ తో మరణించాడు.

ఈ నేపథ్యంలో మరణించక ముందు నాగయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా లో రూ 21.803 లు ప్రీమియం చెల్లించి పాలసీదారునిగా చేరాడు.. నామిని గా ఉన్న నాగయ్య భార్య దొ0తగాని వెంకటమ్మ కు మంగళవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా పథకం నుంచి ఏ జీ ఎం.. సతీష్ . డి యం..భరత్ కుమార్. చేతుల మీదుగా 11 లక్షల 48 వేల 878 రూపాయల చెక్కును ఆమెకు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... . లైఫ్ ఇన్సూరెన్స్ తో తమ జీనోపాదులు మెరుగుపరచుకోవచ్చునని వారు తెలిపారు. ప్రతి కుటుంబంలో లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేరి కుటుంబ సభ్యులకు దోహదపడతారని వారు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకో...తెలంగాణ ...అను.పోస్టర్ ను ఆవిష్కరించారు. పదవ తరగతి చదువు లో ఉత్తమ ఫలితాలు సాధించే పేద విద్యార్థులకు రాష్ట్ర.జిల్లా. మండల స్థాయిలో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నట్లు వారు . పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో.. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ సిబ్బంది. దొంత గాని జ్యోతి. శ్రీను.రాజు. కృష్ణారావు. చందు. కిషోర్. ప్రశాంత్. రాము. సుధాకర్. సురేందర్. కీర్తిశేషులు నాగయ్య. కుటుంబ సభ్యులు వెంకటమ్మ. నరేష్. శ్రావణి. గ్రామ మాజీ ఉపసర్పంచ్ పుల్లెంల పాపయ్య వివిధ పార్టీల నాయకులు దొ 0త గాని నాగయ్య. వీరబోయిన సైదులు. మామిడి నాగయ్య. దొంతగాని సైదులు. శ్రీనివాస్. రాంబాబు. రవి. ప్రసాద్. వైకుంఠాచారి. గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు కామ్రేడ్ ధనియాకుల గురవయ్య 27వ వర్ధంతిని జయప్రదం చేయాలి

పెన్ పహాడ్, ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర) : సిపిఎం సూర్యాపేట తుంగతుర్తి ఉమ్మడి డివిజన్ల కార్యదర్శి కామ్రేడ్ ధనియాకుల గురవయ్య 27వ వర్ధంతిని ఫిబ్రవరి 11వ తేదీ బుధవారం రోజున మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిపిఎం శ్రేణులు నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి జరిపిన కామ్రేడ్ గురువయ్య ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచాడని ఆయన తెలిపారు. తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసి పేద ప్రజలకు ఇళ్ళు, ఇండ్ల స్థలాలు అందించిన మహా యోధుడు గురవయ్య అన్నారు. దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా నిలిచి కుల వివక్షతను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపన కోసం గురువయ్య నిరంతరం కృషి చేశాడు అన్నారు. నాగులపాటి అన్నారంతో మరియు పెన్ పహాడ్ మండలంలో సిపిఎం ఎదుగుదల మరియు సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ ప్రజాప్రతినిధుల గెలుపులను ఓర్వలేని నరహంతకు ముఠా దారి కాచి 1999... ఫిబ్రవరి 11న నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే ప్రజా నాయకుడిని సూర్యాపేట లో అత్యంత దారుణంగా హతమార్చారన్నారు. గురువయ్య ను హతమార్చి 27 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాడని ఆయన అన్నారు. ఫిబ్రవరి 11న ధనియాకుల గురయ్య ను స్మరిస్తూ మండల వ్యాప్తంగా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు.

# మాత రమాబాయి అంబేద్కర్ మహిళలకు ఆదర్శప్రాయురాలు

**- ముధోల్ సర్పంచ్ షబానా బేగం ఎజాజ్ ఉద్దీన్**

ముధోల్: ఫిబ్రవరి 10:విజన్ ఆంధ్ర న్యూస్ : మహిళలకు రమాబాయి అంబేద్కర్ ఆదర్శప్రాయురాలని ముధోల్ సర్పంచ్ షబానా బేగం ఎజాజ్ ఉద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ నాగ్సేన్ నగర్లోని శీల్ శాంతి బుద్ధ విహార ఆవరణలో సోమవారం రాత్రి భీమ్ సేన యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయ్ అంబేద్కర్ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని గౌతమ బుద్ధుడు-భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాత రమా బాయి అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో వారి సతీమణి రమాబాయ్ కృషి మరువలేనిదని కొనియాడారు. రమాబాయ్ ప్రతి మహిళకు ఆదర్శమూర్తి అని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరు రమాబాయ్ చరిత్రను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎంతో కఠినమైన పరిస్థితుల్లో సైతం ధైర్యాన్ని విడవకుండా



బాబా సాహెబ్ కు సహకరించిన తీరు మరువలేనిదన్నారు. దేశవ్యాప్తంగా మహనీయుల జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. మొదటిసారిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం అభినందనీయమన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా రమాబాయ్ జయంతిని పురస్కరించుకుని నాక్షన్ నగర్ లో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం తిలకించడానికి వచ్చిన ప్రేక్షకులకు గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రమాబాయి జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, సమత సైనిక్ దళ్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాగ్మారే నారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయన్న మంత్రి, విశ్వంబర్, విట్టోలి సర్పంచ్ రుచిత దిగంబర్, ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, ఈ ఓ అన్వర్ అలీ,మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, నాయకులు శంకర్ చంద్రే, తాటేవర్ రమేష్ బౌద్ధ మహాసభ పదాధికారులు, సమత సైనిక్ దళ్ పదాధికారులు, స్థానిక నాయకులు, బిడిసి సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



జహీరాబాద్ ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర): జిల్లాలో ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని పోలింగ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం సందర్శించారు. కోహిర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును గమనించి, కేంద్రాలలో అందుబాటులో ఉన్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని ఏర్పాట్లు సముచితంగా చేశామని అధికారులు వివరించారు. పీఓ, ఓపీఓలతో కూడిన పోలింగ్ బృందాల హాజరు నివేదికలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర పోలింగ్ సామాగ్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎలాంటి లోటుపాట్లు, గందరగోళం తలెత్తకుండా పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామాగ్రిని పక్కాగా అందించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. చెక్‌లిస్ట్ ఆధారంగా అందిన సామాగ్రిని పోలింగ్ అధికారులు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ పరిశీలించారు. సకాలంలో సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసు బందోబస్తు ఉండాలని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్‌ఓలను ఆదేశించారు. అనంతరం ఆయా మున్సిపాలిటీలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి దేవుజా, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

## రంజాన్ మాసం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష



నిజామాబాద్, ఫిబ్రవరి 09 : (విజన్ ఆంధ్ర )రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. తన ఛాంబర్ లో సోమవారం జిల్లా అధికారులతో సమావేశమై, రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలని, వీధి దీపాల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య శిబిరాలు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, (విజన్ ఆంధ్ర) హాహాఆదిలాబాద్ హామున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్థానిక టీటీడీసి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల కు పలు సూచనలు చేస్తూ, సామగ్రి పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు.

హాహాహాహాహాఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్ సీల్స్, స్టేషనరీ కిట్‌లను స్వీకరించే సమయంలోనే సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, లోపాలు గమనించినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది కేటాయించిన వాహనాల్లో సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. హాహాహాహాహాహాహాపోలింగ్ అనంతరం డైరీలు, రిజిస్టర్లు, సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం స్వీకరించేందుకు రిసెప్షన్ కౌంటర్లను పకడ్బందీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల అమలులో ఎలాంటి అజాగ్రత్త వహించినా లేదా విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హాహాహాహామున్సిపల్ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమ బాధ్యతలను నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వర్తించాలని సూచించారు. ప్రతి దశలో చెక్‌లిస్టులను అనుసరిస్తూ సామగ్రి స్వీకరణ, పోలింగ్ నిర్వహణ, రిసెప్షన్ ప్రక్రియలను క్రమబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు హనుమంతు నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికకు పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. జిల్లా కేంద్రం నందు గల మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డుల నందు ఎన్నికలు జరగనుండగా, అందులో 14 రూట్లుగా విభజించి, 62 పోలింగ్ లొకేషన్స్ మరియు 216 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా ఎస్పీ స్వయంగా పట్టణంలోని పలువు సమస్య ఆత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ప్రజలను ఓటు హక్కు పై అవగాహన కల్పించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురి కాకూడదని తెలిపారు. మంగళ వారం నుండి పోలింగ్ స్టేషన్లో పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ప్రజలు గుమ్మిగూడి ఉండకుండా, గొడవలకు అల్లర్లకు దారి తీయకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకొని, ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటువంటి వారిని, ఎన్నికలను గొడవలు సృష్టించే వారిని 200 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ బందోబస్తు నందు 53 మంది ఫారెస్ట్, టిజిఎస్పి, ఏసీబీ, జైళ్ల శాఖ, లీగల్ మెట్రాలజీ, ఎలక్ట్రిసిటీ, ఆర్టిసి, సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో 35 క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా 40 సీఐ మరియు ఎస్ఐ స్థాయి అధికారులచే స్టాటిక్ ఫోర్స్ తో మరియు స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బందోబస్తు ప్రక్రియలో పోలింగ్ స్టేషన్లో, 14 రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ బందోబస్తు నందు ముగ్గురు అదనపు ఎస్పీలు, 3 డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సిబ్బంది, హోంగార్డ్స్, రిజర్వు సిబ్బంది, సాయుధ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 10 వార్డులకు ఒక అదనపు ఎస్పి, డిఎస్పి స్థాయి అధికారులచే ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.

?? పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు.

?? పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.

??పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

?? పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. తమ వెంట ఓటర్ ఐడి కార్డులను, గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలి.

??వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

- ప్రచారాలు ముగిసిన సందర్భంలో బయట వ్యక్తులు గ్రామాలలో ఉండరాదు.
- ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదు .
-ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి.

టపాకాయలు పేల్చరాదు.

సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల ధైర్యం నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చు అదేవిధంగా డబ్బు, మద్యం, బహుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలి, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. 100 స్పెషల్ పార్టీ బలగాలచే ప్రత్యేక బందోబస్తు.......ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఎఎస్పి పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, సిఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు దారి చూపిన ఖాకీ...




-ట్రాఫిక్‌లోనూ దేవుడిగా నిలిచిన ఎస్‌హెచ్‌ఓ నరసింహ

-బహదూర్‌పల్లి సిగ్నల్ వద్ద అంబులెన్స్‌కు మార్గం కల్పించి మానవత్వానికి సజీవ రూపంగా మారిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ

-ఎస్‌హెచ్‌ఓ సేవకు సెల్యూట్ చేసిన వాహనదారులు.

-భావోద్వేగంగా స్పందించిన ప్రజలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర): ఖాకీ అంటే కేవలం చట్ట అమలు మాత్రమే కాదని, అవసరమైతే ప్రాణాలకు దారి చూపే దేవుడిగా మారతారని మరోసారి నిరూపించారు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నరసింహ.

బహదూర్‌పల్లి సిగ్నల్ సమీపంలో తీవ్ర ట్రాఫిక్‌లో చిక్కుకున్న ఒక అంబులెన్స్, ఒక్క క్షణం ఆలస్యమైనా ప్రాణనష్టం సంభవించే ప్రమాదకర పరిస్థితిలో ఉంది. ఈ విషయాన్ని గమనించిన ఎస్‌హెచ్‌ఓ నరసింహ ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన వాహనం నుంచి దిగారు. సిగ్నల్ వద్ద అన్ని వైపులా వాహనాలను నిలిపివేసి, అంబులెన్స్‌కు సాఫీగా ముందుకు వెళ్లేలా మార్గం కల్పించారు.

అది కేవలం ట్రాఫిక్ క్లియరెన్స్ మాత్రమే కాదు... ఒక ప్రాణానికి అందించిన ఆశ, ఒక కుటుంబానికి ఇచ్చిన జీవన భరోసా. ఆ సమయంలో అంబులెన్స్‌లో ఉన్న మహిళ మాటలతో కృతజ్ఞతలు చెప్పలేని స్థితిలో ఎస్‌హెచ్‌ఓ నరసింహ వైపు చూస్తూ చేతులు జోడించి దండం పెట్టడం అక్కడున్న వారందరి హృదయాలను తాకింది. సిగ్నల్ వద్ద నిలిచిన వాహనదారులంతా సహజస్ఫూర్తిగా ఎస్‌హెచ్‌ఓ నరసింహకు సెల్యూట్ చేస్తూ గౌరవం ప్రకటించారు. ఈ దృశ్యం పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచింది. విధి నిర్వహణలో కఠినత్వంతో పాటు మానవీయతను సమపాళ్లలో చూపించిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ నరసింహ నిజంగా ఖాకీకి గౌరవం తీసుకొచ్చిన అధికారి అని స్థానికులు కొనియాడుతున్నారు. ఇలాంటి అధికారులు మరెన్నో ప్రాణాలను కాపాడాలని, ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఆయనతో ఉండాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు

# (పి హెచ్ డి) డాక్టరేట్ అవార్డు సాధించిన డా.మల్సూర్ తిరుమల



నడిగూడెం ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం, కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన డా.మల్సూర్ తిరుమల, జూలజీ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి హెచ్ డి) పట్టాను ఘనంగా సాధించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, జూలజీ విభాగంలో "కామారెడ్డి జిల్లా కాచపూర్ సరస్సులోని చేపల వివిధ కణజాలాల్లో నీటి నాణ్యత మరియు లోహాల అంచనా" అనే అంశంపై ఆయన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు.

ఈ పరిశోధన జల కాలుష్యం, చేపల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు మానవ ఆహార భద్రతకు ఎంతో ఉపయోగకరంగా ఉండడం విశేషం. ఈ పరిశోధనను ప్రొఫెసర్ ఎస్. జితేంద్ర కుమార్ నాయక్, సీనియర్ ప్రొఫెసర్ (టాక్సికాలజీ ల్యాబ్), జూలజీ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో పూర్తి చేశారు. డా. మల్సూర్ తిరుమల గారు ప్రస్తుతం గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటోమాస్ డిగ్రీ కాలేజ్, కామారెడ్డి లో జూలజీ మరియు ఫిషరీస్ విభాగంలో అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు. ఈ డాక్టరేట్ సాధనలో తనకు జన్మనిచ్చి ప్రోత్సహించిన తల్లి సోమమ్మ, తండ్రి లింగయ్య, ఎల్లప్పుడూ అండగా నిలిచిన భార్య వనజ, కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు తనను గర్వపడేలా నిలిచిన విద్యార్థులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా. మల్సూర్ తిరుమల, సాధించిన ఈ ఘనతతో గ్రామస్తులు, కళాశాల అధ్యాపకులు, స్నేహితులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# 16 జనవరి లోపు స్లాట్ బుకింగ్ చేసిన రైతులు మాత్రమే సీసీఐ కేంద్రాలకు పత్తిని తీసుకురావాలి..

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలోని సమస్త పత్తి రైతుసోదరులకు తెలియజేయునది ఏమనగా, సీసీఐ వారిచే పత్తి కొనుగోళ్ళు చివరి తేది.20.02.2026 వరకు మాత్రమే కొనసాగునని సీసీఐ నిర్ణయం తీసుకోవడం జరిగినదని పత్రికా ప్రకటన ద్వారా తెలియపరిచినారు. మరియు అలాగే సీసీఐ వారు కొత్తగా కపాస్ కిసాన్ యాప్ నందు రైతు రిజిస్ట్రేషన్ ఇండియాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా తేది 16.01.2026 నుండి మూసి వేయడం జరుగుతుందని...తెలియజేసినారు.

కాబట్టి, కపాస్ కిసాన్ యాప్ నందు నమోదు చేసుకున్న పత్తి రైతులు మాత్రమే కనీస మద్దతు ధరల ప్రయోజనాన్ని పొందడానికి తేది 20.02. 2026 లోపు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రంలో తమ పత్తిని విక్రయించుటకు కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ ని బుక్ చేసుకొని మీ పత్తిని త్వరగా విక్రయించుకోవాలని సీసీఐ వారు అభ్యర్థించడం జరిగింది మరియు కొత్తగా కపాస్ కిసాన్ యాప్ నందు రైతు నమోదు చేయరాదు. కావున, రైతు సోదరులు ఇట్టి విషయాన్ని గమనించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు / సీసీఐ వారికి సహకరించగలరని.. ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి గజానంద్ కోరారు.

# ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని రాయలసీమ ఎకానమీ పవర్ హబ్ అభివృద్ధి చేస్తాం

ప్రొద్దుటూరు,ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర):వాణిజ్య పరంగా అత్యంత ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని రాయలసీమలో ఒక ప్రత్యేక ఎకానమీ పవర్ హబ్ అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రొద్దుటూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాణిజ్యపరంగా పేరున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో ఎప్పటినుండో అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో పునరుద్ధరించి, అధునాతన, సాంకేతిక పద్ధతితో భూగర్భ డ్రెయినేజీనిచేపడుతామన్నారు. అందుకోసం పట్టణములోని అన్ని ప్రధాన డ్రైనేజీ కాలువలు ఆనుకుని ఉన్న నివాసాలు, ఆక్రమ కట్టడాలను తొలగించి, కాలువలను విస్తరించేందుకు ప్రణాళికలు చేపట్టాలన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధి నుండి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించి ఉన్న మదూరు కాలువ సమస్యను కూడా శాశ్వితంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రత్యేకమైన పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరమైతే అదనంగా పారిశుద్ధ్య కార్మికులను కూడా నియమించుకొనే చర్యలను చేపట్టాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి.ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉండన్న పారిశుధ్య సమస్యకు సంపూర్ణంగా పరిష్కారం చూపాలన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యం సాధనలో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వంద శాతం స్వచ్ఛతను సాధించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పనులు మొదలు పెట్టి పురోగతిలో ఉన్న వాటిని మార్చి 15 లోపు పూర్తి చేయాలన్నారు. ఇంకా మొదలు పెట్టాల్సిన పనులను కూడా.నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయగలిగితేనే మొదలు పెట్టాలన్నారు. త్వరితగతిన చేయగలిగిన గోకులం షెడ్స్, సిసి రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూ ఎం రోడ్లు, కాంపౌండ్ వాల్ మొదలైన పనులను ఎంపిక చేసుకుని 100% పూర్తి చేసేలా మొదలు పెట్టాలన్నారు.ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పుష్కలమైన సాగునీటి సదుపాయాలు ఉండడంతో వ్యవసాయ పంటల సాగు విస్తీర్ణం అధికంగానేసాగుతొందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఉద్యాన పంటలతో పాటు పశుసంపదను, పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం డిఆర్డీవి, మెప్మా, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు.

ఏపీసీఎన్ఎఫ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రసాయనాలు లేని, ఆరోగ్యకరమైన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రత్యేకంగా ప్రేరేపిస్తోందన్నారు. ఆ దిశగా జిల్లాలో 38 వేల ఎకరాలలో సహజ పద్ధతిలో వ్యవసాయం ద్వారా 48 వేల మంది రైతులు ముఖ్యంగా మహిళలు ఆరోగ్యకరమైన పంటలను,పండిస్తున్నారన్నారు. సుస్థిర మార్కెటింగ్ అభివృద్ధికో ఫ్రీ ట్రస్ట్ మార్కెటింగ్ విధానం ద్వారా స్వేచ్ఛా పారదర్శక విక్రయాలు చేపట్టడం జరుగుతుంది. అత్యధిక మార్కెటింగ్ నిర్వహణ సౌలభ్యం ఉన్న ప్రొద్దుటూరులో ఫ్రీ ట్రస్ట్ మార్కెట్ ను త్వరలో నిర్వహణలోకి తీసుకురావడం జరుగుతోందన్నారు.

పట్టణములోని అన్ని ప్రధాన కూడళ్లు, రహదారుల్లో సిసి కెమెరాల నిఘాను పటిష్టం చేయాలన్నారు. దక్షిణ భారత దేశంలోనే బులియన్ మార్కెట్ కు ప్రాముఖ్యత ఉన్న ప్రొద్దుటూరు పట్టణం రాష్ట్రానికి ప్రధాన మార్కెటింగ్ ఆదాయ వనరుగా కొనసాగుతోందన్నారు. అంతటి వాణిజ్య ప్రాముఖ్యం ఉన్న ప్రొద్దుటూరులో లా అండ్ ఆర్డర్ సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు సూచించారు. ప్రధానంగా ప్రొద్దుటూరు పట్టణంలో గ్యాంబ్లింగ్, బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలను, గంజాయి అమ్మకాలను సమూలంగా తుడిచి పెట్టేందుకు పోలీస్, రెవెన్యూ యంత్రాంగం పారదర్శకంగా, నిక్కచ్చిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రయివేటు, ప్రభుత్వ ప్రాపర్టీకి సంబంధించిన పెండింగ్ లోఉన్న పన్నుల వసూళ్లపై ఆదేశాలు ఇవ్వడం జరిగింది. బులియన్ మార్కెట్ లో పేరెన్నికగన్న ప్రొద్దుటూరు పట్టణంలో బంగారు నగల తయారీ పరిశ్రమ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు ఎక్కడ పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులు, భవన నిర్మాణాలకు సంబంధించి.. ఎక్కడైనా ఫారెస్ట్ క్లియరెన్స్, ఫారెస్ట్ ల్యాండ్ లో చేపట్టిన సామాజిక కట్టడాలు, వాటిపై వస్తున్న అభ్యంతరాలు, ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు,చేపడుతున్నామన్నారు.స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.విలువలతో కూడిన నాయకత్వం, పారదర్శకత తో కూడిన విధి నిర్వహణ అధికారులను కానీ, నాయకులను కానీ అత్యున్నత స్థాయికి తీసుకువెళతాయని తెలిపారు. అనంతరం డ్వామా, డిఆర్డీవి, మెడికల్, ఐసిడిఎస్, విద్యాశాఖ, వ్యవసాయ మార్కెటింగ్, విద్యుత్ శాఖ, పరిశుధ్యం, రవాణా, ట్రాఫిక్, పరిశ్రమలు, వాణిజ్యం తదితర అంశాలపై. సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు సమీక్షించి పలు సలహాలు, సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, స్థానిక నాయకులు, పట్టణాధ్యక్షులు, అడ్వకేట్ సుధాకర్ రెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, అన్నిశాఖల జిల్లాస్థాయి, డివిజనల్, నియోజకవర్గ స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కిషన్లను పరిశీలించిన ఆర్డీవో చంద్రమోహన్

బద్వేలు, ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర) నియోజకవర్గంలోని పోరుమామిళ్ల, శ్రీ అవధూత కాశి నాయన మండలాల్లో నిర్మాణంలో ఉన్న స్మార్ట్ కిచెన్లను మంగళవారం ఉదయం బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ పరిశీలించి వాటి నిర్మాణంలో ఎక్కడ కూడా నాణ్యత లోపం ఉండకూడదని వారికి తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సకాలంలో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల కాసినాయన, మండల తాసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు

## కొంపల్లిలో పూల వ్యాపారి అనుమానాస్పద మృతి

– ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత కారణాలే కారణమా?

– కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంపల్లి ప్రాంతంలో ఓ పూల వ్యాపారి అనుమానాస్పదంగా మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం కొంపల్లి సెంట్రల్ పార్క్ ప్రాంతానికి చెందిన సాల రమేష్ (35), తండ్రి వెంకటస్వామి, వృత్తిరీత్యా పూల వ్యాపారం చేస్తూ కుటుంబంతో నివసిస్తున్నాడు. ఇటీవల రమేష్ మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులతో పాటు వ్యక్తిగత సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. సోమవారం రోజున ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు ఎంతసేపటికి తలుపు తెరవకపోవడంతో, వారు తమ తాతయ్యకు సమాచారం అందించారు. ఆయన అక్కడికి చేరుకుని ఇంటిని పరిశీలించగా రమేష్ అచేతన స్థితిలో కనిపించాడు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొనగా, పరిసర ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఏబిటియుసి డైరీ ని ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి

నారాయణఖేడ్ ఫిబ్రవరి 10 ( విజన్ ఆంధ్ర): నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ గారు ఏఐటియుసి డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు అంగన్వాడి టీచర్లు బి ఎల్ ఓ వర్కు సంపూర్తిగా చేయడం సంతోషకరమన్నారు మిగల వర్కులు కూడా పూర్తి చేసే విధంగా అంగన్వాడి టీచర్లు సిద్ధపడాలన్నారు ప్రభుత్వం మీ సమస్యల పైన స్థానికులంగా ఉండన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి నాయకులు అశోక్ సతీష్ అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు నిర్మల జ్యోతి సబిత పుణ్యవతి సావిత్రి రాజేశ్వరి సరిత కృష్ణవేణి జ్యోతి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలోకి ప్రవేశించిన 3వ బుద్ధ ధమ్మ యాత్ర

### -- బుద్ధవనంలో ముగింపు



జహీరాబాద్ ఫిబ్రవరి 10 (విజన్ఆంధ్ర): కర్ణాటక రాష్ట్రం కలబురగి నుంచి ఫిబ్రవరి 2న ప్రారంభమైన 3వ బుద్ధ ధమ్మ యాత్ర మంగళవారం జహీరాబాద్ సమీపంలోని మాడిగి గ్రామానికి చేరుకుని అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించింది. వందలాది బౌద్ధ భిక్షువులు, భక్తులు పాల్గొంటున్న ఈ పాదయాత్ర ద్వారా భగవాన్ బుద్ధుని శాంతి, కరుణ, అహింస సందేశాలను సమాజంలోని అన్ని వర్గాలకు వ్యాప్తి చేయడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. తెలంగాణలోకి యాత్ర ప్రవేశించిన సందర్భంగా బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య యాత్రకు ఘన స్వాగతం పలికారు. ప్రముఖ నటుడు, బౌద్ధ కార్యకర్త గగన్ మాలిక్‌తో పాటు సామాజిక కార్యకర్తలు పి.ఎస్.ఎన్. మూర్తి, సిద్ధోజీ రావు, కె.కె. రాజా, బుద్ధవనం మేనేజర్ శ్యాముందర్ మాడిగి గ్రామంలో యాత్రలో చేరి భిక్షువులతో కలిసి పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో బుద్ధుని తత్వశాస్త్రంపై అవగాహన పెంచి, సామరస్యం నెలకొల్పడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రవేశించిన అనంతరం యాత్ర బుచ్చినెల్లి, ఎక్మెలి, లింగంపల్లి, సదాశివపేట, సంగారెడ్డి, ఇస్నాపూర్, బీహెచ్ఈఎల్, కూకట్‌పల్లి ప్రాంతాల గుండా సాగుతూ కరుణ, సమానత్వం, అహింస సందేశాలను ప్రజల్లో వ్యాప్తి చేయనుంది. అనంతరం భిక్షువులు హుస్సేన్‌సాగర్‌లోని బుద్ధ విగ్రహాన్ని సందర్శించి, ఫిబ్రవరి 18న సికింద్రాబాద్ మహీంద్ర హిల్స్‌లోని మహాబోధి బుద్ధ విహారానికి చేరుకుంటారు. అక్కడ ఒక రోజు బస చేసిన తర్వాత యాత్ర ఉప్పల్, తుర్కయాంజల్, ఇబ్రహీంపట్నం, యాచారం, మాల్, చింతపల్లి, కొండమల్లెపల్లి, అంగడిపేట, పెద్దవూర ప్రాంతాల గుండా కొనసాగి మార్చి 1న నాగార్జున సాగర్‌లోని బుద్ధవనంలో ముగుస్తుంది. యాత్ర ముగిసిన అనంతరం మార్చి 2న నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించి, మార్చి 3న బుద్ధవనంలో ప్రపంచ శాంతి, సర్వజన శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.డి.జె.ఎన్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దేవరంపల్లి అశోక్, సీనియర్ జర్నలిస్టులు జి. దశరథ్, జనార్దన్, సిద్ధు రావణ్ తదితరులు పాల్గొని యాత్రకు స్వాగతం పలికారు.

# ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్

### నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### పాల్గొన్న వందమంది స్పెషల్ పార్టీ బలగాలు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కలగూడ, అబ్దుల్లా చౌక్, ఖానాపూర్, అంబేద్కర్ నగర్, ప్రాంతంలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో విస్తృత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో 100 మంది స్పెషల్ పార్టీ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొని ప్రధాన వీధుల్లో మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. డబ్బు, మద్యం, బహుమతులు వంటి ఎలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతం చేయడంలో పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే సోషల్ మీడియా వేదికలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు చేయరాదని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక , శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, ఎం ప్రసాద్, ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరపాలి

### గుగులోతు అంజి నాయక్ పిలుపు

గరిడేపల్లి ఫిబ్రవరి 11 విజన్ ఆంధ్ర : బంజారా సమాజానికి ఆత్మగౌరవ ప్రతీక, ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఫిబ్రవరి 15న ప్రతి తండాలో అత్యంత వైభవంగా, ఐక్యంగా నిర్వహించాలని తెలంగాణ గిరిజన శక్తి హుజూర్‌నగర్ అధ్యక్షులు గుగులోతు అంజి నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ వేడుకల ప్రాముఖ్యతను వివరించారు. జాతి ఐక్యతకు నిదర్శనం సేవాలాల్ మహారాజ్ జయంతి కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, అది బంజారా జాతి చరిత్రను, సంస్కృతిని మరియు పవిత్ర సాంప్రదాయాలను భావి తరాలకు అందించే పండుగ అని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి తండా, మండలం, నియోజకవర్గం మరియు జిల్లా కేంద్రాల్లో బంజారా కుటుంబాలన్నీ ఒకే సంకల్పంతో ఈ జయంతిని నిర్వహించాలని కోరారు. ఇది మన జాతి ఐక్యతకు ఒక గొప్ప సందేశం కావాలని ఆకాంక్షించారు.



సంప్రదాయాల రక్షణ – యువత పాత్ర

–భోగి బండారు: జయంతి రోజున ప్రతి ఇంటి ముందు భోగి బండారు చేసి, మన పూర్వీకులు తరతరాలుగా పాటిస్తున్న ఆచారాలను గౌరవంగా కొనసాగించాలి.

– యువతకు మార్గదర్శకం: ఈ ఉత్సవాల్లో యువత ముందుండి నడవాలని, పెద్దలు వారికి సరైన దిశానిర్దేశం చేయాలని కోరారు.

– చరిత్ర బోధన: సేవాలాల్ మహారాజ్ గారి త్యాగాలను, ఆయన చేసిన ధర్మ బోధనలను పిల్లలకు వివరించి, మన సంస్కృతిపై వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

# సెంచరీతో మెరిసిన గజ్వేల్ క్రీడాకారుడు.!



గజ్వేల్, 10 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన యువ క్రికెటర్ బాకీ హిశాంత్ అండర్-19 క్రికెట్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శనతో రాణించారు. సంగారెడ్డి వేదికగా జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో హిశాంత్ తన బ్యాటింగ్ నైపుణ్యంతో అందరి దృష్టిని ఆకర్షించారు. మెదక్ మరియు ఖమ్మం మ్యాచ్‌లో హిశాంత్ కేవలం 117 బంతుల్లో 106 పరుగులు సాధించి అద్భుత సెంచరీతో సత్తా చాటారు. మెదక్ మరియు మహబూబ్ నగర్ మ్యాచ్‌లో 64 పరుగులు చేసి జట్టు స్కోరులో కీలక పాత్ర పోషించారు. గజ్వేల్‌కు చెందిన బాకీ స్వామి కుమారుడైన హిశాంత్, స్థానిక క్రీడాకారుల అంచనాలను అందుకుంటూ పట్టణ గౌరవాన్ని పెంచారని పలువురు కొనియాడారు. హిశాంత్ ప్రతిభపై గజ్వేల్ క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, అతనికి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించి జాతీయ స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# పాములపర్తిలో పోలీసుల 'కనువిప్పు'

## - నేర రహిత సమాజమే లక్ష్యం
## - ఎస్ఐ దామోదర్

గజ్వేల్ నియోజకవర్గం, 10 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించి, సామాజిక రుగ్మతలను రూపుమాపే లక్ష్యంతో మార్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాములపర్తి గ్రామంలో 'కనువిప్పు' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కుక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న సైబర్ నేరాలు, సామాజిక రుగ్మతలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా, బాధ్యతాయుతంగా ఉంటూ తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీపీఓ తిరుపతి, గ్రామ ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి అన్ని పోలింగ్ కేంద్రాలకు అందజేశాం జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి10 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 ప్రక్రియలో భాగంగా మంగళవారం దుబ్బాక మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి లచ్చపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల లో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి మరియు జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అయేషా మాస్రత్ ఖానం తో కలిసి క్షేత్రస్థాయిలోపరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ...పోలింగ్ సిబ్బంది మీకు అందజేసిన పోలింగ్ సామాగ్రిని అన్ని చెక్ చేసుకోవాలని బ్యాలెట్ పేపర్ కౌంట్ చేసుకోవాలని తెలిపారు. అలాగే బ్యాలెట్ బాక్స్ ఉపయోగించే విధానం తో పాటు లాక్ వేయడం, అన్ లాక్ ప్రక్రియ గూర్చి ఎలాంటి సమస్యలు ఉన్నపరిష్కరించుకోవాలని సూచించారు. మీ రూట్ లో పోలింగ్ స్టేషన్ కి వెళ్ళక ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం పోలింగ్ ప్రక్రియకు ఫర్నిచర్, లైటింగ్, బూత్ ఏర్పాటు పోలింగ్ సరళి సహావుగ జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ఈ రోజు రాత్రి భోజనం, రేపు ఉదయంటిఫిన్, మధ్యాహ్నంభోజనం సాయంత్రంటీ, స్నాక్స్‌పోలింగ్సిబ్బందికిఅందించాలనిఅధికారులనుఆదేశించారు. రేపు ఉదయం మాక్ పోల్ పూర్తి చేసుకుని 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని తెలిపారు. మిగిలిన ఓటర్ స్లిప్ లు బిఎల్ఓ లు పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల బయట పంపిణీ చెయ్యాలని లోపలికి బిఎల్ఓలనుఅనుమతించకూడదని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ లో ఎలాంటి సమస్య ఎదురైనామీకుఅందజేయబడినకరదీపికనుచూసిపరిష్కరించుకోవాలని తెలిపారు అనంతరం మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ మరియు స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చెయ్యాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ను ఆదేశించారు, జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ భాస్కర శర్మ, తహసిల్దార్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ అదృశ్యం

## - లేఖ రాసి ఇంటి నుంచి వెళ్లిన జోష్నా
## - పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పరిధిలోని ఎంఎన్ రెడ్డి నగర్‌కు చెందిన జోష్నా అనే మహిళ అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం ఎంఎన్ రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న సునీల్--జోష్నా దంపతులలో, జోష్నా గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలు, ఫిట్స్‌తో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆరోగ్య సమస్యల కారణంగా మానసిక ఒత్తిడికి గురైన ఆమె, ఇంట్లో ఒక లేఖ రాసి ఉంచి, తేదీ 09-02-2026 సోమవారం సాయంత్రం సుమారు 6.46 గంటల సమయంలో ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు భర్త సునీల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంటి నుంచి వెళ్లిన అనంతరం భర్తకు ఫోన్ చేసి మాట్లాడినట్లు, ఆ తరువాత ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని సమాచారం. దీంతో ఆందోళనకు గురైన సునీల్ వెంటనే బంధువులు, స్నేహితులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో విచారణ జరిపినప్పటికీ జోష్నా ఆచూకీ లభించలేదని తెలిపారు. చివరకు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

మిస్సింగ్ మహిళ వివరాలు:

పేరు జోష్నా, ఎత్తు: సుమారు 5 అడుగులు, చామనచాయ రంగులో ఉంటుందని తెలిపారు. కావున జోష్నా ఆచూకీపై ఎవరికైనా సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా క్రింద ఉన్న ఫోన్ నంబర్‌కు తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు. ఫోన్ నెంబర్ 9515

# కొడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ

కొడిపల్లి ఫిబ్రవరి 10 ( విజన్ ఆంధ్ర ): కొడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ప్రధానంగా గ్రామంలోని , మురికి కాలువల శుభ్రత, వీధిదీపాల ఏర్పాటు, అలాగే గ్రామానికి అవసరమైన తాగునీటి వసతులపై వార్డు వారీగా సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు మక్బూల్, మురళి నాయక్, దేవేందర్, లక్ష్మీ, శరత్ కుమార్, ప్రశాంత్, సందీప్, రాజిరెడ్డి, బొంతమ్మ సంగప్ప, రమేష్ నాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కారోబార్ ఎల్లం, నాయకులు పుండరీకం గౌడ్,



సత్యనారాయణ గౌడ్, రాగుల భూమయ్య, రమేష్ గౌడ్ నాగరాజు, మంగలి అశోక్, శ్రీకాంత్ అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'శివానందలహరి' పోస్టర్ ఆవిష్కరణ

గజ్వేల్, 10 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న "శివానందలహరి" భక్తి సంగీత కార్యక్రమ పోస్టర్‌ను మంగళవారం ప్రముఖులు ఆవిష్కరించారు. దేశపతి శంకర్ శర్మ, ప్రముఖ రచయిత రాయారావు విశ్వేశ్వరరావు, సత్యసాయి ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పోస్టర్ విడుదల కార్యక్రమం జరిగింది. తేదీ: 15-02-2026 (ఆదివారం) సమయం: సాయంత్రం 7:00 గంటల నుండి ప్రారంభం, వేదిక: శ్రీ సత్యసాయి మందిరం, గజ్వేల్. ప్రతి ఏటా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం, ఈ ఏడాది శ్రీ సత్యసాయి ఆలయ కమిటీ, లయన్స్ క్లబ్ మరియు దాతల సౌజన్యంతో అత్యంత వైభవంగా జరగనుంది. కార్యక్రమంలో భాగంగా భక్తి సంగీతం, నృత్యం మరియు గాన సమ్మేళనం నిర్వహించనున్నారు. అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో స్వామివారికి విశేష అభిషేక కార్యక్రమం కన్నుల పండుగగా జరగనుంది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, శివుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో దేశపతి శంకర్ శర్మతో పాటు లయన్స్ రాధాకృష్ణ, సుఖేందర్, శ్రీహరి, గిరిధర్, రాజేశ్వర్, హరినాథ్, నాగేందర్ రావు, రవీందర్ రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పోచారం జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన యువ నాయకుడు

బాన్సువాడ ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర). తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి 77వ జన్మదినం సందర్భంగా మంగళవారం బాన్సువాడ బ్లేడ్ ఆస్పత్రిలో కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ గౌస్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పోచారం ప్రతి జన్మ దినము రోజు రక్త దానం చేయడం జరుగుతుందని పోచారం జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. బడుగు బలహీన వర్గాల చెందిన ప్రజా నాయకుడు కావడంతో ఈ విధంగా తనకు తోచిన విధంగా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో వైద్యులు రఘు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77 వ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న పోచారం

బాన్సువాడ ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర). ఘనంగా 76వ పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. తన 77 వ పుట్టిన రోజు సందర్భంగా బాన్సువాడ పట్టణం లోని నివాసం లో కుటుంబ సభ్యులు బాన్సువాడ పట్టణ నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. మొదట గా పోచారం సతీమణి శ్రీమతి పుష్ప పోచారం కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోచారం కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సోదరుడు పోచారం శంభు రెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ కాసుల బాలరాజు, కుమారులు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, బాన్సువాడ పట్టణ నాయకులు, అభిమానులు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్. సోదరుడు శంబు రెడ్డి, పోచారం కుటుంబ సభ్యులు పోచారం సురేందర్ రెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి, నాయకులు ఎజాజ్, ఇబ్రహీంపేట్ ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.కు గురు కృప అవసరమన్నారు . కులమతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉండాలని సూచించారు. తమ పిల్లలకు చినతనము నుంచే ఆధ్యాత్మిక చింతన వైపు అడుగులు వేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు పూల బాటలు



వేయాలన్నారు. భజన భక్తి కీర్తనలు స్వామి ఉపన్యాసంతో ఉప్పల గ్రామం మారు మోగింది. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఉప్పల గ్రామం భక్తి పారవశ్యంతో పరవశించి పోయింది. ఈ కార్యక్రమంలో భక్తాదులు గురుస్వామి, ఇస్మాయిల్, జమాలుద్దీన్, రాజు, వీరేష్ , సలామ్, లక్ష్మణస్వామి వివిద గ్రామాల భక్తాదులు పాల్గొన్నారు.

### సిద్ధుల గుట్ట నుంచి శ్రీశైలం వరకు శివ మాలాధారుల

# పాదయాత్ర



**- ఇరుముడి సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

చేవెళ్ల,ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండలానికి చెందిన శివ మాలధారులు, యువ నాయకుడు వనం లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు శంషాబాద్ సిద్ధుల గుట్ట శివాలయం నుంచి ఇరుముడి తీసుకొని పాదయాత్రగా శ్రీశైలం దైవస్థానానికి చేరుకున్నారు. ఈనెల 4వ తేదీ (బుధవారం) ప్రారంభమైన ఈ పాదయాత్ర సోమవారం శ్రీశైలం చేరుకుని విజయవంతంగా ముగిసింది. శివ నామస్మరణతో, భక్తి శ్రద్ధలతో మాలాధారులు ఈ యాత్రను నిర్వహించారు. రాజు గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాదయాత్రలో శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మార్గమధ్యంలో శివ నామజపం చేస్తూ, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తూ ముందుకు సాగారు. శ్రీశైలం చేరుకున్న అనంతరం మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పాదయాత్రలో యువ నాయకులు వనం లక్ష్మీకాంత్ రెడ్డి, సిద్ది రెడ్డి గురుస్వామి, శంకర్ గురు స్వామి, కరుణాకర్ గురు స్వామి, మహేష్ స్వామి, శివ మాలధారులు విక్రం గౌడ్, బాల్ రాజ్, రాంచంద్రయ్య, లక్ష్మణ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే జీవితంలో మానసిక ప్రశాంతత లభిస్తుంది

### గుడికల్లు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సద్గురు గాజి హుసేన్ స్వామి

అలంపూర్ ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర) అయిజ : ఆధ్యాత్మిక చింతన తోనే జీవితం లో మానసిక ప్రశాంతత లభిస్తుందని గుడికల్లు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్లు గాజి హుసేన్ స్వామి పేర్కొన్నారు. అయిజ మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో అల్లిపీరా స్వాములవారి ఆరాధన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ

మానవుడు తన దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిలను ఆధ్యాత్మక చింతనతో దూరం చేసుకొవచ్చన్నారు . దుష్కర్మల నివారణ జ్ఞానసమాపార్జనకు గురు కృప అవసరమన్నారు . కులమతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉండాలని సూచించారు. తమ పిల్లలకు చినతనము నుంచే ఆధ్యాత్మిక చింతన వైపు అడుగులు వేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు పూల బాటలు వేయాలన్నారు. భజన భక్తి కీర్తనలు స్వామి ఉ పన్యాసంతో ఉప్పల గ్రామం మారు మోగింది. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఉప్పల గ్రామం భక్తి పారవశ్యంతో పరవశించి పోయింది. ఈ కార్యక్రమంలో భక్తాదులు గురుస్వామి, ఇస్మాయిల్, జమాలుద్దీన్, రాజు, వీరేష్ , సలామ్, లక్ష్మణస్వామి వివిద గ్రామాల భక్తాదులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో సబ్సిడీ

కౌడిపల్లి ఫిబ్రవరి 10( విజన్ ఆంధ్ర ) : కౌడిపల్లి మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ పథకం కింద కల్టివేటర్లు 5, రోటవేటర్లు 4, పవర్ టిల్లర్ 1 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తుకు అప్లికేషన్ ఫారం, పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ (వ్యవసాయ ప్రయోజనాలకు), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, డీడీ తదితర పత్రాలు అవసరమని తెలిపారు. వివరాలకు సంబంధిత క్లస్టర్ ఏఈఓలను లేదా కౌడిపల్లి మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

### అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా

## 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు

సిరిసిల్ల, ఫిబ్రవరి 10 : సిరిసిల్ల, వేములవాడ మున్సి పల్ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. మంగళవారం సిరిసిల్ల, వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై దిశా నిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో 17 రూట్ మొబైల్, ఆరు జోనల్ బృదాలు, నాలుగు రిసర్వ్, స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్‌తో తలిపి 800మంది పోలీస్ సిబ్బం దిని వినియోగిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధు లు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించా లని, పోలింగ్ కేంద్రాల వద్ద, రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావర ణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబం ధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాట ర్ బాటిళ్ల తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా



నిషేధం ఉంటుందని తెలిపారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీల్లో 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాటించాలని, ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటిం చడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు. వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, సీఐలు, ఆర్ఐ లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా 'విజేత అవార్డ్స్'




- శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ తాడి సుభాష్‌కు అవార్డు అందజేత

గజ్వేల్, 10 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర): హైదరాబాద్ నగరంలోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థ బుస్స ఫ్యామిలీ ఫోకస్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో 'విజేత అవార్డ్స్' వేడుక అత్యంత వైభవంగా జరిగింది. సినీ రంగంతో పాటు వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారిని ఈ సందర్భంగా అవార్డులతో సత్కరించారు. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్ తాడి సుభాష్. ప్రముఖ సినీ నటులు, మాజీ మంత్రి బాబూమోహన్ చేతుల మీదుగా తాడి సుభాష్ ఈ ప్రతిష్ఠాత్మక 'విజేత అవార్డు'ను అందుకున్నారు. ప్రముఖ హాస్య నటులు, కాదంబరి ఫౌండేషన్ అధినేత కాదంబరి కిరణ్, తాడి సుభాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అవార్డు అందుకున్న అనంతరం తాడి సుభాష్ మాట్లాడుతూ విజేత అవార్డుకు నన్ను ఎంపిక చేసిన నిర్వాహకులకు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ గుర్తింపు నా బాధ్యతను మరింత పెంచింది, అని పేర్కొన్నారు.తాడి సుభాష్ విజేత అవార్డు అందుకోవడం పట్ల గజ్వేల్‌లోని పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



భీమదేవరపల్లి ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర)వంగర గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలు, కూలీలకు ఆర్థిక భరోసా కల్పించే ముఖ్యమైన పథకమని తెలిపారు. గ్రామంలోని ప్రతి అర్హుడైన ఉపాధి కూలీకి పని దొరికేలా చర్యలు తీసుకుంటామని, వంద రోజుల ఉపాధి లక్ష్యాన్ని చేరుకునేలా గ్రామపంచాయతీ కృషి చేస్తుందని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు కూలీల జీవనోపాధి మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ పనులు ప్రారంభించామని, పనుల అమలులో పారదర్శకత, నాణ్యత, వేగానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు..!

గద్వాల ఫిబ్రవరి 10(విజన్ ఆంధ్ర): గద్వాల నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని (ఎంసిసి), ఉల్లంఘించిన ఘటనపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్, పార్టీ ప్రతినిధి బృందం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి), 48 గంటల నిశ్శబ్ద కాలం నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడం, ప్రజాస్వామ్య సూత్రాలను దెబ్బతీయడంపై, తప్పనిసరి 48 గంటల నిశ్శబ్ద కాలం నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్న విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు చేశామని అన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం, ఓటర్లు ఎటువంటి ఒత్తిడి లేదా ప్రభావం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్‌కు 48 గంటల ముందే అన్ని రకాల ప్రచారాలు నిలిపివేయాలని అన్నారు. అయితే, ఎమ్మెల్యే మంగళవారం (10.02.2026) ఉదయం నుండి ఈ క్రింది ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. గద్వాల పట్టణంలోని వార్డు నెం. 17తో సహా పలు వార్డుల్లో పర్యటించడం.గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని భీమ్ నగర్, బాలాజీ అపార్ట్‌మెంట్స్ వంటి నివాస ప్రాంతాలను సందర్శించడం.ఉదయం 11:30 గంటల సమయంలో ఓటర్లతో సమావేశాలు నిర్వహించడం.నిశ్శబ్ద కాలంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా రాజకీయ ప్రచారం నిర్వహించడం.ఎన్నికల ఓటమి భయంతో, అధికార పార్టీ నాయకులు రాజకీయ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కోవాలని తెలిపారు. ఎమ్మెల్యే చేసిన నిబంధనల ఉల్లంఘనలను తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలి.వీడియో ఫుటేజ్, సాక్ష్యాల ఆధారంగా తక్షణమే విచారణ జరిపించాలని కోరామని అన్నారు.ఎమ్మెల్యే, వారి ఏజెంట్లు చేస్తున్న చట్టవిరుద్ధ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని, సంబంధిత ఎమ్మెల్యేపై కఠినమైన శిక్షాత్మక చర్యలు తీసుకోవాలని,నిబంధనల ఉల్లంఘన దృష్ట్యా ఎమ్మెల్యేను ఎన్నికల కార్యకలాపాల నుండి అనర్హులుగా ప్రకటించే అంశాన్ని పరిశీలించాలని విన్నవించామని తెలిపారు.ఎన్నికల అధికారులు నిశ్శబ్ద కాలాన్ని ఖచ్చితంగా అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం కోసం ఈ ఫిర్యాదును సమర్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్,బొమ్మెర రామ్మూర్తి, సురివి యాదయ్య గౌడ్, పార్టీ లీగల్ సెల్ నాయకులు సదానంద్, తదితరులు కలిసి ఫిర్యాదు చేశారు.

# కొండనాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులచే కొనసాగుతున్న శీతాకాల శిబిరాలు

అచ్చంపేట ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర ): బల్మూర్ మండలంలోని కొండనాగులో శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపు విద్యార్థులచే శీతాకాల శిబిరాలు కొనసాగుతున్నాయి మండలంలోని సీతారామపురం తోడేళ్లగడ్డ గ్రామాలలో ఎన్ఎస్ఎస్ క్యాంపు విద్యార్థులు యూనిట్ 1-3 ప్రోగ్రాం ఆఫీసర్లు బి జానుబాబు డాక్టర్ వెంకటయ్య గార్ల ఆధ్వర్యంలో గ్రామాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం తోడేళ్లగడ్డ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఫలహారి గోడకు ఎన్ఎస్ఎస్ క్యాంపు విద్యార్థులు వైట్ వాష్ చేశారు గ్రామాలలో సామాజిక బాధ్యతతో గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఇతరులకు ఆదర్శంగా క్యాంప్ విద్యార్థులు నిలుస్తున్నారని వారు తెలిపారు అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో వాలంటీర్లతో కలిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ముందు రోజున మాదక




ద్రవ్యాలపై గ్రామాలలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు యువకులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కొండనాగుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పరాంగి రవి ప్రోగ్రాం ఆఫీసర్లు జాన్ బాబు డాక్టర్ వెంకటయ్య పాఠశాల హెచ్ఎం విష్ణు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు

అచ్చంపేట ఫిబ్రవరి 10 ( విజన్ ఆంధ్ర): అచ్చంపేట పట్టణంలో శ్రీ భక్త మార్కండేయ శివాలయ ఆవరణలో మంగళవారం శ్రీశైలం కు పాదయాత్రగా వెళ్తున్న శివస్వాములకు పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా అన్నదానం, ఫలదానం ఏర్పాటుచేశారు. పద్మశాలి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శివునికి పూజలు చేసి శివస్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు దాసపత్రి శకుంతల మాట్లాడుతూ గత పదమూడు సంవత్సరాలుగా శివ స్వాములకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, దాసపత్రి శకుంతల, వనం గీత, గుర్రం హైమావతి, చిలువేరు ధనరాజ్, దాసు శ్రీనివాసులు, పులిజాల కళ్యాణి, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, వర్కాల బాలకిష్టమ్మ, దాసు జంగమ్మ, క్యామ తిరుపతమ్మ, కుకుడాల నారాయణమ్మ, వనం శ్రీదేవి, కర్నాటి బాలమణి, ఎల్లికంటి సావిత్రి పాల్గొన్నారు.

# బర్దిపూర్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా

- విద్యుత్ దీపాలతో దర్గా సర్వాంగ సుందరంగా అలంకరణ
- నేటి రాత్రి సర్కారీ వారి గంధం ఊరేగింపు

జహీరాబాద్ ఫిబ్రవరి 10 (విజన్ఆంధ్ర): ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలోని ఊరిసే షరీఫ్ హాజరత్ షానురే ఇమామ్ దర్గాలో ఉర్సు ఉత్సవాలను ఈ నెల 11, 12 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బుధవారం రాత్రి గ్రామం నుంచి దర్గా వరకు సర్కారీ వారి గంధం ఊరేగింపును భాజా భాజంత్రీలు, డప్పు చప్పుళ్ల మధ్య ఘనంగా నిర్వహించనున్నారు. గురువారం కావాలి, దీపారాధన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరగనున్నాయి. రెండు రోజుల పాటు దర్గాను దర్శించుకునే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వారు పేర్కొన్నారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి
### - బ్యాంక్ మేనేజర్ ముత్తినేని అనూష

నడిగూడెం,ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర): తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా నడిగూడెం బ్రాంచ్ మేనేజర్ ముత్తినేని అనూష అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో మంగళవారం రోజు బృందావనపురంలో నిర్వహించిన ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత సదస్సు కార్యక్రమంలో భాగంగా కళాజాత బృందం మ్యాజిక్ షో ప్రదర్శించి బ్యాంకు సేవలను వివరించారు. ఖాతాదారులు ప్రధాన మంత్రి సురక్ష బీమా మరియు జీవన జ్యోతి పథకాలకు,మహిళా సంఘాలకు వడ్డీ సబ్సిడీకి, రైతులకు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఆధార్ ఓటిపిని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. కళాజాత బృందం సభ్యులు పాటలు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కె.జనార్దన్,సర్పంచ్ కె.చైతన్య,పి.ప్రవీణ్ కుమార్,కళాకారులు శ్రీనివాసులు,ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎడ్లపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా లక్ష్మీరాజు

మల్హర్, ఫిబ్రవరి 10 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాలతో మండలంలోని ఎడ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా జనగామ లక్ష్మీరాజును ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య మంగళవారం తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పిన మంత్రి శ్రీదర్ బాబు,శ్రీనుబాబు, బడితెల రాజయ్య,గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ కు లక్ష్మీరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ పటిష్టత కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్

మల్హర్, ఫిబ్రవరి 10 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ క్లాస్ ను ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్స్ రాపెల్లి రాజన్న ,ముదరి సదయ్య లు పదవ తరగతి, ఇంటర్ పూర్తైన తర్వాత ఏ మార్గాలను ఎంచుకోవాలని అందుకు ఏ విధంగా చదువుకుంటే ఉన్నత స్థాయికి చేరుకుంటామనే అంశం పై మోటివేషన్ క్లాస్ లను అద్భుతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ బాబు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మోటివేషన్ క్లాసులు విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

నడిగూడెం,ఫిబ్రవరి10 (విజన్ ఆంధ్ర): ఈనెల 12వ తేదీనజరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయ కోరారు. మంగళవారం రోజు మండల కేంద్రంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనం,ఉద్యోగ భద్రత, శాశ్వత ఉపాధి విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులుసుఖాని,చి నాగరాజు,కె.మధుసూధన్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్లు ఎన్.పాపయ్య,ఎన్.పద్మ, సీతారాంరెడ్డి,సిహెచ్. ఉపేందర్,స్వరూప, అంబేద్కర్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల లేక రైతులకు కష్టాలు.!

### పడిపోయిన కందుల ధరలు - రైతులకు తీవ్ర నష్టాలు

మర్పల్లి పిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర )మండలంలో కందుల రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. గత వారం వరకు క్వింటాల్‌కు రూ.10,500 వరకు పలికిన కందుల ధరలు ఒక్కసారిగా భారీగా పడిపోవడంతో రైతులు దిగ్భ్రాంతికి గురయ్యారు. మంగళవారం మార్కెట్లో కందుల ధరలు గరిష్టంగా రూ 7500 పడిపోయాయి. వికారాబాద్ జిల్లాలో కందుల కొనుగోలు కేంద్రాలు ఆకడక్కడ ఏర్పాటు చేసినప్పటికీ మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి మోసపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంట సాగుకు వేల రూపాయలు ఖర్చు చేసిన రైతులు, కనీసం పెట్టుబడులు కూడా తిరిగిరాక నష్టాల్లో కూరుకుపోతున్నారు. తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సి



వస్తుండగా, అప్పుల భారం పెరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే మర్పల్లి మండలంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వ మద్దతు ధరకు పంట కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# ఆధ్యాత్మిక చరిత్ర వక్రీకరణకు తావులేదు.!

### శ్రీ చిన్నజీయర్ స్వామి వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని సీనియర్ జర్నలిస్ట్ గోగులపాటి కృష్ణమోహన్ డిమాండ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర); ఇటీవల ముచింతల్‌లో నిర్వహించిన ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో శ్రీ చిన్నజీయర్ స్వామి చేసిన కొన్ని వ్యాఖ్యలు భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు, శాస్త్రసమ్మత చరిత్రకు విరుద్ధంగా ఉన్నాయని సీనియర్ జర్నలిస్ట్ గోగులపాటి కృష్ణమోహన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు శైవ--వైష్ణవ సంప్రదాయాల మధ్య అనవసరమైన అపోహలు, విభేదాలకు దారి తీసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. జగద్గురు ఆదిశంకరాచార్యులను “వైష్ణవుడు”గా పేర్కొనడం, అలాగే చతురామ్నాయ పీఠాలు ఆదిశంకరాచార్యులు స్థాపించలేదని వ్యాఖ్యానించడం చారిత్రక సత్యాల వక్రీకరణగా ఉందని కృష్ణమోహన్ స్పష్టం చేశారు. ఆదిశంకరాచార్యులు స్మార్త సంప్రదాయానికి ఆధారస్తంభమని, అద్వైత సిద్ధాంతం ద్వారా శైవ, వైష్ణవ, శాక్త, సౌర, గాణపత్య మార్గాలను సమన్వయపరిచి భారతీయ ఆధ్యాత్మిక ఏకత్వానికి పునాది వేసిన మహానుభావుడని ఆయన గుర్తు చేశారు. చతురామ్నాయ పీఠాలు జగద్గురు ఆదిశంకరాచార్యులే స్థాపించారనే విషయం శాస్త్రాలు, పరంపరలు, చారిత్రక ఆధారాలతో స్పష్టంగా రుజువైందని ఆయన తెలిపారు. ఈ వాస్తవాలను విస్మరించే వ్యాఖ్యలు సమాజంలో అపోహలను పెంచి, ఆధ్యాత్మిక సమన్వయాన్ని దెబ్బతీస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా జగద్గురు పరంపరపై అపహాస్యంగా మాట్లాడిన సందర్భాలు, అలాగే “శివుడు ఉన్నచోటే శ్మశానం” వంటి వ్యాఖ్యలు ఆధ్యాత్మిక వేదికల గౌరవాన్ని తగ్గించినవిగా విమర్శలకు గురయ్యాయని కృష్ణమోహన్ గుర్తు చేశారు. ఆధ్యాత్మిక ఆచార్యులు సమాజానికి దారి చూపించాల్సిన బాధ్యత కలవారని, విభేదాలు రెచ్చగొట్టడం కాదు, శాస్త్రం--సంప్రదాయం--సమన్వయాన్ని బోధించాల్సిన బాధ్యత వారిదేనని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలకు దూరంగా ఉంటేనే శ్రీ చిన్నజీయర్ స్వామి కి సమాజంలో గౌరవం మరింత పెరుగుతుందని, లేకపోతే శాస్త్రపరమైన అవగాహనలేని మాటలు ఆధ్యాత్మిక చర్చలను గంభీరత నుంచి అపహాస్య స్థాయికి తీసుకెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎంతటి స్థాయి, ఎంతటి ప్రభావం ఉన్నా శైవులు--వైష్ణవులు మధ్య చిచ్చు పెట్టేలా లేదా ఒక సంప్రదాయాన్ని మరొకదానికి ఎదురు నిలబెట్టేలా ఎవరూ మాట్లాడకూడదని ఆయన హితవు పలికారు. భారతీయ ధర్మ బలం విభజనలో కాదు, సమన్వయంలోనే ఉందని, ఆ సత్యాన్ని గౌరవించడమే ఆధ్యాత్మిక నాయకత్వానికి నిజమైన అర్హత అని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో శ్రీ చిన్నజీయర్ స్వామి తాము చేసిన వ్యాఖ్యలపై బహిరంగంగా వివరణ ఇవ్వాలని, అవసరమైతే క్షమాపణ కూడా ప్రకటించాలని గోగులపాటి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. శాస్త్రసమ్మత ఆధారాలు లేకుండా భారతీయ ఆధ్యాత్మిక పరంపరలను తప్పుగా ప్రతిబింబించే వ్యాఖ్యలు ఎంతటి ఆచార్యుడి నుంచైనా రావడం సమాజానికి మేలు చేయదని ఆయన తేల్చి చెప్పారు. భవిష్యత్తులో అయినా శైవ--వైష్ణవ సంప్రదాయాల మధ్య అనవసరమైన విభేదాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని, సమన్వయం, సౌహార్దం, శాస్త్రగౌరవం నిలబడేలా బాధ్యతాయుతమైన మాటలే మాట్లాడాలని ఆయన కోరారు. ఇలాంటి సందర్భాల్లో మౌనం కాదు, స్పష్టతే ఆధ్యాత్మిక నాయకత్వానికి గౌరవం తీసుకువస్తుందని, లేకపోతే ప్రజల ముందు ఆచార్యుల ప్రతిష్టే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఏర్పడుతుందని కృష్ణమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# నేడే మున్సిపల్ ఎన్నికల పోరు

### – అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

చేవెళ్ల,ఫిబ్రవరి 10 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు మున్సిపల్ ఎన్నికలు నేడే (బుధవారం) జరగనున్నాయి. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఉదయం నిర్ణీత సమయానికి ఓటింగ్ ప్రారంభమవుతుండగా, సాయంత్రం వరకు కొనసాగనుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందితో పాటు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించేందుకు సంబంధిత అధికార బృందాలను అందుబాటులో ఉంచారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మద్యం పంపిణీ, నగదు ప్రలోభాలు వంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. మున్సిపల్ అభివృద్ధి దిశను నిర్ణయించే ఈ ఎన్నికలపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. వార్డుల వారీగా అభ్యర్థుల భవితవ్యం ఈరోజు ఓటర్ల చేతుల్లోనే ఉండనుంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు కోరారు.



ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

బుధవారం,ఫిబ్రవరి 11 - 2025



# ఓట్ల పండుగకు సర్వం సిద్ధం




- ప్రజా స్వామ్యం గెలవాలి -పట్టణాల్లో వెనుకబడిన చైతన్యం - ఆదర్శంగా నిలుస్తున్న పల్లెలు
- ఆదర్శంగా నిలుస్తున్న పల్లెలు - విజయంలో మహిళలదే కీలక పాత్ర

116 మునిసిపాలిటీలు 7 కార్పొరేషన్లలలో బుధవారం పోలింగ్

2లో

## మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో..

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి..!



- జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ సత్యశారద
- వర్ధన్నపేట, నర్సంపేట డిస్ట్రిబ్యూటరీ కేంద్రాల పరిశీలన

3లో

## ఓటు హక్కును సద్వినియోగం

# చేసుకోవాలి



-వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

డబ్బు మద్యం పంపిణీపై కఠిన చర్యలు తీసుకుంటాం

2లో

# ఓట్ల పండుగ కు సర్వం సిద్ధం

ప్రజాస్వామ్యం గెలవాలి

పట్టణాల్లో వెనుకబడిన చైతన్యం

ఆదర్శంగా నిలుస్తున్న పల్లెలు


విజయంలో మహిళలదే కీలకపాత్ర

116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో బుధవారం పోలింగ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర) :** పరీక్షల్లో 35 శాతంమార్కులు వస్తే 'జస్ట్ పాస్' అంటాం. అత్తెసరు మార్కులతో గట్టెక్కాడంటాం. కానీ అదే 35 శాతం ఓట్లు వస్తే ఐదేళ్ల పాటు రాజ్యమేలే అధికారం దక్కుతోంది. పదుల సంఖ్యలో అభ్యర్థులు బరిలో ఉండటం, ఓటింగ్ శాతం తక్కువగా నమోదు. కావడంతో.. సగం మంది ఓటర్ల మద్దతు కూడా లేని వ్యక్తి 'విజేత'గా నిలుస్తున్నాడు. ఈ విద్దూరానికి స్వస్తి పలకాలంటే ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలి. సొంత లాభం కొంత మాని తమ ఊరికి, తమ ప్రాంతానికి మేలు చేసే అభ్యర్థులకే పట్టం కట్టాలి. అప్పుడే ప్రజాస్వామ్యంలో అనుకున్న లక్ష్యం నెరవేరుతోంది.

## నిమ్మకు నీరెత్తిన చైతన్యం..

గత ఎన్నికల గణాంకాలను పరిశీలిస్తే విద్యావంతులు, ఉద్యోగులు ఎక్కువగా ఉండే నగరాల్లోనే ఓటింగ్ శాతం ఆందోళనకరంగా పడిపోతోంది. 2020 పురపాలక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల్లో నమోదైన అతి తక్కువ పోలింగ్ శాతమే ఇందుకు నిదర్శనం. పోలింగ్ కేంద్రాలు కళ్లముందే ఉన్నా, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నప్పటికీ నగర ఓటరు బయటకు రాకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే గొడ్డలిపెట్టుగా మారుతోంది. మరి కొన్ని ప్రాంతాల్లో నోటు ఇస్తేనే ఓటు వేసేందుకు ఇంటినుంచి బయట అడుగు



పెడుతున్నారు. నోటు లేకుంటే ఏ ఒక్కరు కూడా స్వచ్ఛందంగా ఓటు వేసేందుకు ముందుకు రావడంలేదు.

## మార్పుకు సమయం..

కేవలం విమర్శలతో సరిపెట్టకుండా, మెజారిటీ ప్రజల అభిప్రాయం ప్రతిబింబించేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ముఖ్యంగా పరకాల, వర్ధన్నపేట, డోర్నకల్, మహబూబాబాద్,మరిపెడ, తొర్రూరు, నర్సంపేట, జనగామ, ములుగు, భూపాలపల్లి, స్టేషన్ ఘనపూర్, కేసముద్రం వంటి మున్సిపాలిటీల్లో ఓటర్లు ఈసారి చైతన్యం చూపాల్సిన అవసరం ఉంది. మీరు ఓటు వేయకుంటే మీకు నచ్చని వ్యక్తి మీ పాలకుడిగా మారే ప్రమాదం ఉంది. మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలన్నా, నిజ మైన ప్రజాస్వామ్యం వెల్లివిరియాలన్నా ఓటు వేయడమే. ఏకైక మార్గం.

## 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్..

రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనుంది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు కొనసాగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్

బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది.

## 13న ఫలితాలు..

ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంతకు తెరపడనుంది. అయితే 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ ప్రక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై ఆరాతీశారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డీజీపీ కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

డబ్బు, మద్యం పంపిణీపై కఠిన చర్యలు తీసుకుంటాం

పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్ /స్టేషన్ ఘనపూర్.ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర):** ఓటర్లు ఎలాంటి భయం లేకుండా పోలింగ్ రోజున స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయా లని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులకు ఆదేశిం చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలిం గ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగు తున్న తీరుపై పోలీస్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్‌ల భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి పరిశీలించా రు. ఓట్ల లెక్కింపు సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన ముంద స్తు జాగ్రత్తలపై పోలీస్, రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా స్ట్రాంగ్ రూంల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వ హించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల నియమాలను ఎవరూ అతిక్రమించకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డబ్బు, మద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయడం చట్ట విరుద్ధమని, అక్రమ కార్య కలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్త అవసరం:

పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్‌లు స్ట్రాంగ్ రూంల కు చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమ త్తంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు. ఎన్నికల బందోబస్తుకు హాజ రయ్యే పోలీస్ సిబ్బందికి స్పష్టమైన



దిశానిర్దేశం చేశారు. సెక్షన్ 144 అమల్లో ఉన్న నేపథ్యంలో భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగిం చుకునేలా పోలీస్ పెట్రోలింగ్ బృందాలు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు.అనంతరం పోలింగ్ కేంద్రాల భద్రతపై స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ భీం శర్మ, సీఐ జి. వేణును వివరాలు అడిగి తెలుసుకు న్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితం గా అమలు చేయాలని సూచించారు. అనంతరం సీఐ వేణు మాట్లాడు తూ బందోబస్తులో ఒక అడిషనల్ డీసీపీ, ఇద్దరు ఏసీపీలు, నలుగురు సీఐలు, 15 మంది ఎస్ఐలు, 200 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐలు శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐలు వినయ్ కుమార్, నవీన్ కుమార్, నరేష్, ఇతర పోలీస్ సిబ్బం ది పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్య శారద**

**వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**






వరంగల్ జిల్లా /వర్ధన్నపేట, ఫిబ్రవరి 10 ( విజన్ ఆంధ్ర ): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు.

వర్ధన్నపేట ఎన్నికలకు సంబంధించి వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో, నర్సంపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్ పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా, ఎన్నికల సంఘం నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, చెక్లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో వర్ధన్నపేట, నర్సంపేట లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హరిత పోలింగ్, వ్యర్థాలను రియూజ్ చేస్తూ ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలకు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం జిల్లాలో జరగనున్న వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని అన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువైందని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. నర్సంపేటలో 60, వర్ధన్నపేటలో 20 మొత్తం 80 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వర్ధన్నపేటలో సుమారు 10 వేల మంది, నర్సంపేటలో సుమారు 40 వేల మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. పోలింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంతో నర్సంపేటలో 2, వర్ధన్నపేటలో 2 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒకటి గ్రీన్ పోలింగ్ బూత్ కాగా, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు.చేసినట్లు చెప్పారు.

అదేవిధంగా ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.ఎన్నికల్లో విధులు నిర్వహించడానికి ఆర్వో, ఏఆర్ఓ, పిఓ, ఏపీఓల తో పాటు పోలీసు సిబ్బంది సుమారు 550 మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు 80 వరకు ఏర్పాటు చేశామని, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పత్రాలను భద్రపరచడానికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనాలను సిద్ధం చేశామని, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమా, డిబిసిడిఓ పుష్పలత, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపిడిఓ వెంకట రమణ, సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి

### జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర):** ఈ నెల 11 తేదీన జరగనున్న జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు.

**అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులు :**

ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు.

ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్,కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు,ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలు, భారతీయ పాస్‌పోర్టు, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ



చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు,దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్, స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు, ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు, ఓటర్ స్లిప్ తో పాటు పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగిం చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.

## ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే ...

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పిర్యాదు చేసిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్**



**వర్ధన్నపేట,ఫిబ్రవరి 10 ( విజన్ ఆంధ్ర ) :**వర్ధన్నపేట మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే నాగరాజు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించడం జరిగిందన్నారు. వంద పడకల హాస్పిటల్ గురించి, ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై ప్రెస్ మీట్ పెట్టడం ఎన్నికల ఉల్లంఘనలో భాగం.

రిటైర్డ్ పోలీసు అధికారి అయ్యి ఉండి ఎన్నికల నియమావళిని పాటించకపోవడం చాలా బాధాకరం.నిన్నటితో ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత రెండవ డివిజన్లో ఎమ్మెల్యే నాగరాజ్,ఈగ మల్లేశం,నిమ్మని శేఖర్ రావు,కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికేతరులు కలిసి ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మరియు చేపట్టబోయే పనుల గురించి ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత చెప్పడం వారి అవివేకానికి నిదర్శనం. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నిగ్ అధికారి లకు పిర్యాదు చేయడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ -- సీఎం కప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన....ఆర్‌డీఎఫ్ విద్యార్థులు



పర్వతగిరి , ఫిబ్రవరి 10 ( విజన్ ఆంధ్ర ): జిల్లా స్థాయి అథ్లెటిక్స్ -- సీఎం కప్ పోటీలలో ఆర్‌డీఎఫ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి ప్రశంసనీయమైన విజయాలు సాధించారు. అండర్--18 విభాగంలో ౖ 100 మీటర్ల పరుగులో జి. సందీప్ (10వ తరగతి) ప్రథమ స్థానం,ౖ 400 మీటర్ల పరుగులో ఏ . చరణ్ తేజ (10వ తరగతి) ప్రథమ స్థానం సాధించారు. అండర్--14 విభాగంలో ౖ 60 మీటర్ల పరుగులో బి. జగన్ (9వ తరగతి) ద్వితీయ స్థానం పొందారు. అలాగే కిడ్స్ జావెలిన్ త్రో విభాగంలోౖ బి. ఈశ్వర్ (8వ తరగతి) ప్రథమ స్థానం, ౖ పి. చరణ్ తేజ ద్వితీయ స్థానం సాధించారు. ఈ విజయాలతో జి. సందీప్, ఏ. చరణ్ తేజ, బి. ఈశ్వర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విజయాలు సాధించిన విద్యార్థులను, పీఈటీలు వేణు, రవితేజను ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్, ఇంచార్జీలు సంతోష్, రమేష్, అనిల్, ఏఓ రాజు ఉపాధ్యాయులు హృదయపూర్వకంగా అభినందించారు.

## కల్లెడ యువకుల మానవతా సేవ

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



పర్వతగిరి.ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర): కల్లెడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన తక్కపల్లి యశోదమ్మ మరియు అధొండ వెంకటమల్లు కుటుంబాలకు కల్లెడ యువకులు మానవతా దృక్పథంతో సహాయం అందించారు. బాధలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఒక్కో ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ఒక్ కుటుంబానికి 50సిగ్ర ల బియ్యంతో పాటు 5లీటర్ల వంటనూనెను కల్లెడ యువకులు అందజేశారు. కుటుంబ పెద్దల మృతి కారణంగా ఎదుర్కొంటున్న కష్టాలను కొంతైనా తేలికపరచాలనే సంకల్పంతో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, స్థానికులు హాజరై యువకుల సేవాభావాన్ని అభినందించారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

## ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు






వరంగల్ జిల్లా/నర్సంపేట: 10 ఫిబ్రవరి(విజన్ ఆంధ్ర) : రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు శివకుమార్ నాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి చేపట్టిన పంపిణీ ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన సన్నాహాలు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఎన్నికల సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలింగ్ సామగ్రి సకాలంలో, సురక్షితంగా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించిన పరిశీలకులు, లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్ట్రాంగ్ రూమ్ వద్ద చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించి, బ్యాలెట్ పేపర్లు మరియు బ్యాలెట్ బాక్సుల భద్రతకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్నికల వ్యయ నియంత్రణ, నియమ నిబంధనలు కచ్చితమైన అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ ఉమారాణి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహామూర్తి, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 100 ఫీట్ల రోడ్డుపై ప్రమాదకరంగా మారిన పైపులు?

### పైపులు తొలగించండి మేడం

### మున్సిపల్ కమిషనర్ కు స్థానికుల విన్నపం

### పైపులపై పట్టింపు లేని స్థానిక నాయకులు?



వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర) : వరంగల్ నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసిన వేళ, కాశిబుగ్గ నుంచి ఏనుమాముల మార్కెట్‌కు వెళ్లే 100 ఫీట్ల రోడ్డుపై మధ్యలో నిలిచిపోయిన పైపులు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుమధ్యలోనే ఉన్న ఈ పైపులు ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొగమంచు కారణంగా రోడ్డుపై స్పష్టత తగ్గిన పరిస్థితుల్లో పైపులు ఎక్కడున్నాయో తెలియక వాహనాలు అటువైపు దాటేందుకు ఇబ్బందిపడుతున్నాయి. ముఖ్యంగా ఉదయం వేళ స్కూల్‌కు వెళ్లే చిన్నారులు, స్కూల్ బస్సులు, ఆటోలు, ఉద్యోగులకు తీసుకెళ్లే వాహనాలు, చిరు వ్యాపారులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రోడ్డుకు మధ్యలో ఎలాంటి డివైడర్ లేకపోవడం, పైగా ఈ పైపులు అలాగే ఉండిపోవడంతో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రమాదం కారణంగా నలుగురు మృతి చెందారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శిస్తున్నారు.

ఇప్పటికైనా వరంగల్ గ్రేటర్ మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న పైపులను వెంటనే తొలగించి, భద్రత కోసం డివైడర్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మార్త సారంగపాణి తిరిగి బిఆర్‌ఎస్‌లోకి..

వరంగల్, ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర) : వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ డైరెక్టర్ మార్త సారంగపాణిని సోమవారం రాత్రి భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోగా తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఇల్లందలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి , మండల పార్టీ అధ్యక్షులు తుల కుమార్ , గుజ్జ గోపాల్ రావు, మాజీ కౌన్సిలర్ దేవేందర్ , పూజారి రఘు , శ్రీనివాస్ యాదవ్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి కార్యకర్తలను బెదిరిస్తే ఖబర్దార్ కాంగ్రెస్ గుండాల్లారా..

**-కాంగ్రెస్ మంత్రి వాకాటి శ్రీహరిని బర్తరఫ్ చేయాలి..**

**-ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలి**

**-మహదేవ్ ది ముమ్మాటికి కాంగ్రెస్ హత్యే..**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్**

**- శంభునిపేట జంక్షన్ లో కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర):** హత్య రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎన్నికల కమిషన్ స్పందించి ఆ పార్టీ మంత్రి వాకాటి శ్రీహరి ను వెంటనే బర్తరఫ్ చేయాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వేధింపులు తట్టుకోలేక నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ ఆరో వార్డు బీజేపీ అభ్యర్థి ఎరుకల మహదేవ్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ శంభునిపేట జంక్షన్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహదేవ్ నామినేషన్ వేసినప్పటి నుంచి కాంగ్రెస్ నేతలు వేధింపులకు గురిచేశారని, అవి తట్టుకోలేక మహదేవ్ బలవన్మరణానికి ఒడిగట్టాడని మండిపడ్డారు. మహదేవ్ విజయం ఖాయం అని తెలియడం ప్రత్యర్థులు వేధింపులు ఎక్కువ చేశారన్నారు. సోమవారం ప్రచారం ముగింపు రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహదేవ్ తర్వాత ఇంట్లో ఉరి వేసుకుని తనువు చాలించాడని గంట పేర్కొన్నారు.హత్యా రాజకీయాలు కాంగ్రెస్ కు కొత్తేమీ కాదని ఆరోపించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రతిష్ట రోజు రోజుకు దిగజారడం, అదే సమయంలో దేశవ్యాప్తంగా బీజేపీ కి ఆదరణ పెరుగుతుండడం తో కాంగ్రెస్ కు మతి పోతోందని, అందుకే ఇలాంటి దారుణాలకు పాల్పడుతోందని రవి కుమార్ మండిపడ్డారు.

ఖబడ్దార్.. బీజేపీ నాయకుల జోలికి వేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటర్లు బ్రహ్మరథం పట్టడం ఖాయమని, ప్రచారానికి క్షేత్ర స్థాయిలో అనూహ్య స్పందన రావడం ఇందుకు నిదర్శనమని గంట స్పష్టం చేశారు.పాలన చేత కాక కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందని గంట పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కందిమల్ల మహేష్, బైరి నాగరాజు, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, మిట్టపల్లి కపిల్ కుమార్, మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్, జిల్లా కోశాధికారి గుర్రాల చంద్రమౌళి, బిజెపి జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్, రఘునా రెడ్డి, మాచర్ల దీన్ దయల్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్, ఎండి రఫీ, జిల్లా, మండల నాయకులు కర్నె రవీందర్, బక్కి రంజిత్ కుమార్, గోల రాజ్ కుమార్, చంద్రమోహన్, కోమాకుల నాగరాజు, అనిల్ షేర్ల, వాసుదేవ్, మహిళా కార్యకర్తలు, బీజవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులకు తీరని అన్యాయం

**- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర):** ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన (ౠవీమీ) కింద తెలంగాణకు మంజూరైన నిధులను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఇది మత్స్యకారుల సంక్షేమంపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు.

మంగళవారం వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డైరీ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (ౠఖ్రీఖఅ ౠఅఅస్త్రష్ట) ఇచ్చిన సమాధానమే కేంద్రం వైఖరిని బయటపెట్టిందని డా. కావ్య పేర్కొన్నారు. 2020-21 నుంచి తెలంగాణకు రూ.196.80 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినా, కేంద్ర వాటా రూ.68.14 కోట్లలో గత మూడు సంవత్సరాల్లో కేవలం రూ.13.34 కోట్లు మాత్రమే విడుదల చేశారని పేర్కొన్నారు. 2022-23లో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు.

హ్యాచరీలు, కేజ్ కల్చర్, మినీ ఫీడ్ మిల్స్, లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్లకు కాగితాలపై ఆమోదాలు ఇస్తూ, క్షేత్రస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడం వల్ల వరంగల్, హనుమకొండ పరిసర జిల్లాల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ డా.కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4,54,432 మంది లబ్ధిదారులు ఉన్నారని చెబుతున్న కేంద్రం, నిజంగా మత్స్యకారులకు మేలు చేయాలనుకుంటే వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలన్నారు. హైదరాబాద్‌లో ఆధునిక చేపల మార్కెట్, ఫిష్ కియాస్కులు, వాహనాలు వంటి కార్యక్రమాలను గొప్పగా ప్రచారం చేసుకుంటున్న కేంద్రం, వరంగల్ వంటి ప్రాంతాలను విస్మరించారని పేర్కొన్నారు. మత్స్యకారులకు న్యాయం జరిగే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టేది లేదని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

## తిరువనంతపురం బీజేపీ మేయర్, కార్పోరేటర్లకి ఘన స్వాగతం పలికిన వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర) :** డిసెంబరులో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డులలో బీజేపీ 50 స్థానాలను గెలుచుకుంది. తద్వారా కేరళలో తొలిసారిగా ఒక మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ అధికార పీఠాన్ని దక్కించుకుంది.వీరు ఫిబ్రవరి 9న అనగా నిన్న తిరువనంతపురం నుండి 'కేరళ ఎక్స్‌ప్రెస్' రైలులో ఢిల్లీకి బయలుదేరి వరంగల్ రైల్వే స్టేషన్లకి చేరుకున్న సందర్భంగా వారికి బీజేపీ శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఘనస్వాగతం పలకడం జరిగింది.ఈ పర్యటన ద్వారా రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని బీజేపీ కేంద్ర నాయకత్వం భావిస్తోంది

ఈ విజయానికి గుర్తుగా ప్రధాని మోదీ ఫిబ్రవరి 13న వీరికి తన నివాసంలో ప్రత్యేక విందు ఇవ్వనున్నారు.

ఈ బృందం కేంద్ర మంత్రులు అమిత్ షా, జె.పి. నడ్డా వంటి అగ్రనేతలను కూడా కలవనుంది. అలాగే పార్లమెంట్ భవనాన్ని సందర్శించి, ప్రజాస్వామ్య పనితీరుపై అవగాహన పెంచుకోనున్నారు.

## హాకీ పోటీలో పంథిని క్రీడాకారులు ద్వితీయ స్థానం

**వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి10(విజన్ ఆంధ్ర):** వరంగల్ జిల్లా స్థాయి సీమ్ కప్ క్రీడలు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగాయి. ఇట్టి పోటీల్లో హాకీ గేమ్ లో పంథిని క్రీడాకారులు చక్కని ప్రతిభ కనపరచి బాలురు మరియు బాలికలు ద్వితీయస్థానంను కైవసం చేసుకున్నారు . ఈ పోటీలకు బాలుర టీమ్ లు నాలుగు మరియు బాలికల జట్లు నాలుగు పాల్గొనినవి, ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి అశోక్ , హాకీ క్రీడా ఇంచార్జీ ఉస్మాన్ మరియు పీడి లు కుండె కిరణ్, అన్వర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నరు

